# లోకల్ గైడ్ తెలంగాణ

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 194, | పేజీలు -12 | గురువారం - 22 - మే - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో, నూతన ఆధునిక ఒరవడితో రెండు తెలుగు రాష్ట్రాల్లో విశేష పాఠకాదరణ పొందుతున్న లోకల్ గైడ్ - న్యూస్ పేపర్లో పనిచేయుటకు ఆసక్తి, అనుభవం గల స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, నియోజకవర్గ,మండల రిపోర్టర్లు కావలెను.

8977761499/ 8977761491


ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ పై

## ప్రధాని మోదీ ఏమన్నారంటే...!

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్, 27 మంది మావోయిస్టుల మృతి



మావోయిస్టు అగ్రనేత బసవరాజు హతమైనట్లు అమిత్ షా వెల్లడి

భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు

## కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

ఎన్‌ఈపీని అమలు చేయడంలేదని నిధులు ఆపేసిందని ఆరోపణ

రాష్ట్రానికి రూ.2,151 కోట్లు విడుదల చేసేలా ఆదేశించాలని సుప్రీంలో పిటిషన్



2లో

త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం స్టాలిన్

## ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్లాన్!

అమెరికా నిఘా వర్గాల తాజా నివేదికలో వెల్లడి

ఇజ్రాయెల్ తుది నిర్ణయంపై ఇంకా స్పష్టత కరవు

2లో



అమెరికా-ఇరాన్ అణు ఒప్పందం ఫెయిలైతే దాడుల ముప్పు అధికం

ఇరాన్‌తో చర్చలకు ట్రంప్ పెట్టిన 60 రోజుల గడువు పూర్తి




# రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలి

- ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడి దృఢ సంకల్పం
- ఉగ్రవాదాన్ని నిర్మూలించి వారికి శాశ్వత గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాం
- దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి, భారత వీర జవాన్లకు ఎప్పుడూ అండగా నిలబడుతా
- పోరాటం చేస్తున్న వీర సైనికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా సంఘీభావ ర్యాలీ నిర్వహించింది

**(లోకల్ గైడ్):**హైదరాబాద్: దేశ భద్రత, సమగ్రతను కాపాడే విషయంలో రాజకీయాలకు ఏమాత్రం తావు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి, భారత వీర జవాన్లకు ఎప్పుడూ అండగా నిలబడుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవలి కశ్మీర్ ఘటనల నేపథ్యంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించి వారికి శాశ్వత గుణపాఠం చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించామని చెప్పారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ముందు ఆ మహనేత విగ్రహానికి ముఖ్యమంత్రి గారు పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ గారి వర్ధంతి రోజున "ఉగ్రవాద వ్యతిరేక దినం"గా పాటిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా

మిగతా..2లో



# మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

## నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా

### అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..







**(లోకల్ గైడ్):**బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. "నక్సలిజం నిర్మూలనలో

మిగతా..2లో

కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై

## కేటీఆర్ స్పందన

కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు

ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసులని కేటీఆర్ విమర్శ

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం

**(లోకల్ గైడ్):**హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన

మిగతా..2లో





2లో

## ప్రధానికి అండగా ఉండాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు

పాకిస్థాన్ కు బుద్ధి చెప్పడంలో కేంద్రం విఫలమయిందన్న రేవంత్

బాలకోటిరెడ్డి కుటుంబానికి

## జీవితాంతం అండగా ఉంటా

- ★టీడీపీ కార్యకర్తలే పార్టీకి బలమన్న మంత్రి లోకేశ్
- ★మృతిచెందిన నేత బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని హామీ
- ★ఉండవల్లి నివాసంలో బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులతో లోకేశ్ భేటీ
- ★హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి
- ★ఆర్థిక సాయంతో పాటు, ఇంటి తాకట్టు విడిపిస్తానని లోకేశ్ హామీ

**(లోకల్ గైడ్):**అమరావతి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, వారి సంక్షేమానికి తాను పెద్దన్నలా అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే కార్యకర్తల బాగోగులు చూడటం

మిగతా..2లో





2లో

## వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి

- మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముంది
- వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు

# ఘనతే మోదీదే

- ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా
- ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం
- యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం
- విశాఖ ఆర్కే బీచ్ లో 5 లక్షల మందితో కార్యక్రమం
- యోగాంధ్ర వెబ్ సైట్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**(లోకల్ గైడ్):**అమరావతి: ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని

మిగతా..2లో



2లో

## అదే జరిగితే రష్యాపై ఆంక్షలు విధిస్తామంటూ అమెరికా వార్నింగ్

- రష్యా-ఉక్రెయిన్ శాంతి చర్చలపై అమెరికా కీలక వ్యాఖ్యలు
- యుద్ధం ముగించకుంటే రష్యాపై అదనపు ఆంక్షలని యూఎస్ హెచ్చరిక
- సెనెట్‌లో మాట్లాడిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో

కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే

## కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

- ➢విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన వైఎస్ షర్మిల
- ➢కార్మికులను తొలగిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- ➢కేంద్రం కుట్రపూరితంగా ప్లాంట్‌ను నష్టాల్లోకి నెడుతోందని ఆరోపణ
- ➢రూ.11 వేల కోట్ల సాయం పేరుతో మోసం జరిగిందని విమర్శ
- ➢రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీరుపై తీవ్ర అసంతృప్తి
- ➢అదానీ కోసమే స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజం

**(లోకల్ గైడ్):**అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా



మిగతా..2లో



కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా...

## ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు

ఏపీకి ఐదు కుంకీ ఏనుగులను అందించిన కర్ణాటక ప్రభుత్వం

కర్ణాటక విధానసౌధలో ఏనుగులను స్వీకరించిన పవన్ కల్యాణ్

మిగతా..2లో

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ పై ప్రధాని మోదీ ఏమన్నారంటే...!

**(లోకల్ గైడ్):**ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో 27 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. భద్రతా బలగాల సాహసోపేతంగా వ్యవహరించాయంటూ కొనియాడారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (70) కూడా మరణించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇది నక్సలిజం నిర్మూలనలో ఒక మైలురాయి వంటి విజయమని ఆయన అభివర్ణించారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని అమిత్ షా తన పోస్టులో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన పోస్టును ప్రధాని నరేంద్ర మోదీ రీపోస్ట్ చేస్తూ భద్రతా బలగాలను ప్రశంసించారు. "మీ అద్భుత విజయాన్ని చూసి గర్వపడుతున్నాను. మావోయిజం ముప్పును పూర్తిగా తొలగించి, ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని ప్రధాని తన సందేశంలో తెలిపారు. మాఢ్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు సమావేశమయ్యారన్న పక్కా సమాచారంతో భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ కూంబింగ్‌లో బీజాపూర్, నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్) బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రె గుట్ట పర్వత ప్రాంతాల్లో 24 రోజుల పాటు సాగిన సుదీర్ఘ ఆపరేషన్‌లో 16 మంది మహిళా మావోయిస్టులతో సహా మొత్తం 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. తాజా ఘటనతో మావోయిస్టుల ఏరివేత చర్యలు మరింత ముమ్మరమయ్యాయని స్పష్టమవుతోంది.

## కేంద్రంపై కోర్టుకెక్కిన తమిళనాడు

**(లోకల్ గైడ్):**తమిళనాడు: జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) అమలు చేయడం లేదన్న కారణంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తమ రాష్ట్రానికి రావాల్సిన రూ.2,151 కోట్ల నిధులను నిలిపివేసిందని ఆరోపిస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జాతీయ విద్యా విధానంలో ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని డీఎంకే ప్రభుత్వం వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ సూత్రం ప్రకారం, విద్యార్థులు ఇంగ్లిష్ మరియు ప్రాంతీయ భాషతో పాటు మూడో భాషను కూడా నేర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, ఇది దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నమని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తూ, ద్విభాషా విధానానికే కట్టుబడి ఉంది. ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ, భారతీయ భాషల పునరుద్ధరణకే త్రిభాషా సూత్రమని కేంద్రం చెబుతోంది. పాఠశాల విద్య కోసం ఉద్దేశించిన సమగ్ర శిక్ష పథకం అవసరాలకు అనుగుణంగా తమిళనాడు ఉందని గత ఏడాది ఫిబ్రవరి 16న జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందని గుర్తుచేసింది. ఈ పథకం కింద రూ.3,585.99 కోట్ల కేటాయింపు జరిగిందని తెలిపింది. ఇందులో 60:40 నిష్పత్తి ప్రకారం, కేంద్రం వాటా రూ.2,151 కోట్లు గత ఏడాది ఏప్రిల్ 1 నుంచే రాష్ట్రానికి చెల్లించాల్సి ఉందని తెలిపింది. అయితే, ఈ మొత్తంలో ఒక్క వాయిదా కూడా కేంద్రం విడుదల చేయలేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించింది. "జాతీయ విద్యా విధానం, పీఎం శ్రీ పాఠశాలల పథకాల అమలుతో సమగ్ర శిక్ష నిధుల విడుదలను కేంద్రం ముడిపెట్టడమే నిధులు విడుదల చేయకపోవడానికి స్పష్టమైన కారణం. ఈ రెండు పథకాలు వేర్వేరు" అని రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసేలా తమపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించింది. నిధుల నిలిపివేత సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానంలో జోక్యం చేసుకోవడమేనని డీఎంకే ప్రభుత్వం వాదించింది.

## ఇరాన్ అణు కేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్లాన్!

**(లోకల్ గైడ్):**అమెరికా-ఇరాన్: ఇరాన్‌లోని అణు కేంద్రాలపై దాడులకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతోందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేస్తున్నట్లు సీఎన్ఎన్ వార్తా సంస్థ వెల్లడించింది. అమెరికా అధికారుల సమాచారం మేరకు ఈ కథనాన్ని ప్రచురించినట్లు తెలిపింది. అయితే, ఈ దాడుల విషయంలో ఇజ్రాయెల్ ఉన్నతాధికారులు తుది నిర్ణయం తీసుకున్నారా లేదా అనేదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదని వెల్లడించింది. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసే అవకాశాలు ఇటీవల గణనీయంగా పెరిగినట్లు నిఘా వ్యవహారాలతో సంబంధమున్న ఒక అధికారి సీఎన్ఎన్‌కు చెప్పినట్లు సమాచారం. ఒకవేళ అమెరికా, ఇరాన్‌తో కుదుర్చుకునే అణు ఒప్పందం ద్వారా ఇరాన్‌లోని యురేనియం నిల్వలను పూర్తిగా నిర్మూలించలేకపోతే, దాడుల సంభావ్యత మరింత పెరుగుతుందని సదరు అధికారి అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఇరాన్ అణు కార్యక్రమంపై దౌత్య మార్గాల్లో ఒప్పందం కుదుర్చుకోవడానికి చర్చలు జరుపుతున్న ప్రస్తుత తరుణంలో ఈ నిఘా నివేదిక బయటకు రావడం గమనార్హం. ఇజ్రాయెల్ ఉన్నతాధికారుల ప్రకటనలు, రహస్యంగా సేకరించిన సంభాషణల రికార్డులు, సైనిక కదలికలను బట్టి ఇజ్రాయెల్ దాడులకు సిద్ధమవుతున్నట్లు అంచనా వేస్తున్నామని సీఎన్ఎన్ వివరించింది. మరోవైపు, యురేనియం శుద్ధిని నిలిపివేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మంగళవారం తీవ్రంగా తప్పుపట్టారు. కొత్త అణు ఒప్పందం కుదిరే అవకాశాలపై ఆయన అనుమానాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇరాన్‌తో అణు ఒప్పంద చర్చలు విఫలమైతే, సైనిక చర్యను కూడా పరిశీలిస్తామని అధ్యక్షుడు ట్రంప్ గతంలోనే హెచ్చరించారు. ఈ చర్చల్లో పురోగతి సాధించేందుకు ఆయన విధించిన 60 రోజుల గడువు కూడా ఇప్పటికే ముగిసిపోయింది. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం, వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం స్పందించలేదని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది.

## ప్రధానికి అండగా ఉండాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు

హైదరాబాద్: దాయాది దేశం పాకిస్థాన్‌కు తగిన రీతిలో గుణపాఠం చెప్పడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అమెరికా వంటి దేశాల ఒత్తిళ్లకు తలొగ్గి, పాకిస్థాన్ విషయంలో కీలక అవకాశాలను కేంద్రం చేజార్చుకుందని ఆయన ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే తీరులో మోదీ ప్రభుత్వం అమెరికా ఒత్తిళ్లకు లొంగిపోయిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌తో యుద్ధ సమయంలో అమెరికాతో సహా పలు ప్రపంచ దేశాల నుంచి తీవ్ర ఒత్తిళ్లు ఎదురైనా, వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా యుద్ధాన్ని కొనసాగించి విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం విషయంలో తాము ఎలాంటి రాజకీయాలు చేయబోమని స్పష్టం చేశారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎంతో వన్నె తెచ్చారని, భారతదేశాన్ని ఒక ఆర్థిక శక్తిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో గట్టిగా వ్యవహరించేందుకు వచ్చిన సువర్ణావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేకపోయిందని ఆయన మండిపడ్డారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం దేశంలో తొలిసారిగా తామే తిరంగా ర్యాలీ నిర్వహించామని సీఎం ^ర్తుచేశారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో, ప్రధానమంత్రికి మద్దతుగా నిలవాల్సిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆనాడు దుప్పటి కప్పుకుని పడుకున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో పార్టీల ప్రమేయం లేకుండా, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆయన తెలిపారు. దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి

**(లోకల్ గైడ్):**హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

## అదే జరిగితే రష్యాపై ఆంక్షలు విధిస్తామంటూ అమెరికా వార్నింగ్



**(లోకల్ గైడ్):**రష్యా-ఉక్రెయిన్: రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు, శాంతి చర్చల నేపథ్యంలో అమెరికా కీలక వ్యాఖ్యలు చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు రష్యా సుముఖత చూపకపోతే, ఆ దేశంపై మరిన్ని కఠినమైన ఆంక్షలు విధించాల్సి వస్తుందని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. సెనెట్‌లో ప్రసంగిస్తూ ఆయన ఈ మేరకు రష్యాను హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో రష్యా కొన్ని నిర్దిష్ట నిబంధనలను ప్రతిపాదిస్తోందని, ఆ నిబంధనలు ఏమిటో స్పష్టత వచ్చిన తర్వాతే యుద్ధం ముగింపుపై రష్యా వైఖరి పూర్తిగా అర్థమవుతుందని రూబియో పేర్కొన్నారు. ప్రస్తుత శాంతి చర్చలు ఫలవంతమవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అయితే, చర్చలు జరుగుతున్న సమయంలో ఆంక్షల ప్రస్తావన తీసుకురావడం దౌత్యపరమైన ప్రక్రియకు ఆటంకం కలిగించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకవేళ శాంతి స్థాపనకు రష్యా ఇష్టపడకపోయినా, యుద్ధాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నా కఠిన చర్యలు తప్పవని ఆయన తేల్చిచెప్పారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతిని నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నారని రూబియో తెలిపారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిపిన ఫోన్ సంభాషణ అనంతరం, ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, అయితే కొన్ని షరతులు వర్తిస్తాయని వెల్లడించినట్లు సమాచారం. ఈ సంభాషణ తర్వాత ట్రంప్ మాట్లాడుతూ, ఇరు దేశాలు తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందం కోసం చర్చలు ప్రారంభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాత్రం, యుద్ధాన్ని ముగించే ఉద్దేశం రష్యాకు ఉన్నట్లు తనకు తోచడం లేదని వ్యాఖ్యానించారు. కాగా, ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు పాల్పడుతున్న రష్యాపై ఐరోపా సమాఖ్య (ఈయూ), బ్రిటన్ ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

# యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే

మొదటి పేజి తరువాయి



భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం.

ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం.

ఆరోగ్యమే మహాభాగ్యం

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారు... అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా... ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు

**(లోకల్ గైడ్):**అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా స్వీకరించారు. ఈ ఏనుగుల సంరక్షణ బాధ్యతను తానే చూసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కర్ణాటక విధానసౌధలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖాండ్రే సమక్షంలో ఈ ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కుంకీ ఏనుగులను అత్యంత జాగ్రత్తగా చూసుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి గారికి, అటవీ శాఖ మంత్రి గారికి మాట ఇస్తున్నాను. వాటి సంరక్షణను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను" అని హామీ ఇచ్చారు. గత రెండు దశాబ్దాలుగా జనావాసాల్లోకి అడవి ఏనుగులు చొరబడటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఆస్తులు ధ్వంసమయ్యాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ రోజు మనకు అందిన ఈ కుంకీ ఏనుగుల వల్ల భవిష్యత్తులో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతాం, ఆస్తి నష్టాన్ని కూడా నివారించగలుగుతాం" అని ఆయన తెలిపారు. అంతేకాకుండా, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, అటవీ సంపద పరిరక్షణ వంటి పలు కీలక అంశాల్లో ఇరు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పవన్ వెల్లడించారు. "రెండు రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనే ముఖ్యమైన అంశంలో సహకరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం. వారు కేవలం ఏనుగులనే కాదు, ఆంధ్ర ప్రజల కోసం వారి హృదయాన్నే తెరిచారు" అంటూ కర్ణాటక ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కుంకీ ఏనుగులకు సంబంధించిన ధృవపత్రాలను, సంరక్షణ వివరాల డాక్యుమెంట్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పవన్ కు అందజేశారు. ఈ కుంకీల రాకతో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభించనుంది.

# మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి

మొదటి పేజి తరువాయి

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా

"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది" అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు.

గణపతి తర్వాత పార్టీ పగ్గాలు

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.

### ఎంటెక్ టు నక్సలిజం

కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు.

### అలిపిరి దాడిలో ప్రధాన సూత్రధారి కేశవరావు..

మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

## కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ స్పందన

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు. దిక్కుతోచని స్థితిలోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గత 17 నెలలుగా పరిపాలనలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కనుమరుగై, కమీషన్ల రాజ్యం నడుస్తోందని విరుచుకుపడ్డారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే స్వయంగా కమీషన్లు లేనిదే పనులు జరగడం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను, నల్గొండలో సుంకిశాల ప్రాజెక్టు కుప్పకూలిన ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వం బాధితులకు సహాయం అందించడంలో, ఘటనలపై స్పందించడంలో విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. "కమీషన్ల మీద ఉన్న ఆరాటం, సహాయక చర్యలపై కూడా చూపలేకపోయారు. మృతదేహాలను వెలికితీయడానికి కూడా సాహసం చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. "మీరు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి? తులం బంగారం, నాలుగు వేల రూపాయల పింఛన్ల హామీ ఏమైంది? వీటిపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం" అని అన్నారు. చట్టాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, ఎప్పటికైనా న్యాయం, ధర్మమే గెలుస్తాయని, నిజాయతీ ఓడిపోదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నోటీసులు కేవలం చిల్లర ప్రయత్నాలని, దూదిపింజల్లా ఎగిరిపోతాయని కేటీఆర్ తేలిగ్గా కొట్టిపారేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, త్వరలోనే వారిని తిరస్కరించడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

## రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలి

"ఉగ్రవాద వ్యతిరేక దినం"గా పాటిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై పోరాటం చేయడం ప్రతి భారతీయుడి దృఢ సంకల్పమని అన్నారు. కశ్మీర్ లో పర్యాటకులపై కాల్పుల ఘటన, ఆపరేషన్ సిందూర్ సందర్భంగా పోరాటం చేస్తున్న వీర సైనికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటగా సంఘీభావ ర్యాలీ నిర్వహించిందని, కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించామని గుర్తుచేశారు. గతంలో యుద్ధం జరిగినప్పుడు ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారు పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పారని, ఉగ్రవాదులను నిర్మూలించడంలో ఇందిరాగాంధీ గారు మనకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆ యుద్ధం సందర్భంగా ఆనాడు అమెరికా, లేదా ఇతర దేశాల మధ్యవర్తిత్వాన్ని ఇందిరా గాంధీ గారు అంగీకరించలేదని గుర్తుచేశారు. భారత దేశ భద్రతను కాపాడుకోవడంలో ఎవరి సూచనలు, మధ్యవర్తిత్వం అక్కరలేదని స్పష్టంగా చెప్పారని అన్నారు. కశ్మీర్ ఘటనలపై పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు, మల్లిఖార్జున ఖర్గే గారితో పాటు అందరం కేంద్రానికి, పోరాటం చేస్తున్న వీర జవానులకు అండగా నిలబడ్డామని, ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలకు తావివ్వకుండా దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో మహాత్మాగాంధీ గారు, ఇందిరా గాంధీ గారు, రాజీవ్ గాంధీ గారు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు, పీవీ నరసింహారావు గారి విగ్రహాలతో ఈ ప్రాంతం భారతీయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెప్పారు. దేశాభివృద్ధిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఓటు హక్కును 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించారని, ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో 21 వ శతాబ్దంవైపు దేశాన్ని నడిపించారని గుర్తుచేసుకున్నారు. రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి నివాళులర్పించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారు, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, జీహెచ్ఎంసీ మేయర్ పాల్గొన్నారు.

## బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా

మొదటి పేజి తరువాయి

కార్యకర్తల బాగోగులు చూడటం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలానికి చెందిన దివంగత టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసానికి పిలిపించి పరామర్శించారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి లోకేశ్ ను కలిసిన వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, ఆయన సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డి తమ గోడును వెళ్లబోసుకున్నారు. బాలకోటిరెడ్డి హత్య జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను వారు మంత్రికి వివరించారు. హత్య కేసులో నిందితులు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు విచారణను వేగవంతం చేసి, దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని వారు లోకేశ్ ను కోరారు. తాము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఉపాధి హామీ, గృహ నిర్మాణ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, నివాసం ఉంటున్న ఇల్లు కూడా తాకట్టులో ఉందని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నారా లోకేశ్, వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల విడుదలకు కృషి చేయడంతో పాటు, పార్టీ తరఫున ఇంటి తాకట్టును విడిపిస్తానని మాట ఇచ్చారు. హత్య కేసు నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. "వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో దాడులను ఎదుర్కొని నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్య వంటివారే మనకు స్ఫూర్తి. మీ కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా నేను బాధ్యత తీసుకుంటాను" అని వారికి ధైర్యం చెప్పారు. మంత్రి లోకేశ్ తమకు అండగా నిలవడం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి సుమారు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండదండలతో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు ఇంట్లో నిద్రిస్తున్న బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపినట్లు ఆరోపణలున్నాయి. ఈ హత్యకు ఆరు నెలల ముందు కూడా ఆయనపై కత్తులతో దాడికి విఫలయత్నం జరిగింది. తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు గతంలో తెలిపారు.

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

మొదటి పేజి తరువాయి

అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. 'ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు' నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే స్టీల్ ప్లాంట్ స్థాపించబడిందని, ఆ సమయంలో లాభాల బాటలో నడిచిందని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే "కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చిది చేయాలి" అన్న చందంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ప్లాంట్‌కు అవసరమైన ముడి సరుకు అందకుండా చేయడం, సొంత గనులు కేటాయించకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు రూ.11 వేల కోట్లు ఇచ్చిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇచ్చినట్లే ఇచ్చి అందులోంచి రూ.8 వేల కోట్లను బ్యాంకు రుణాల కింద వెనక్కి తీసుకున్నారని ఆమె వివరించారు. మిగిలిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలంటే ఏకంగా 5 వేల మంది ఉద్యోగులను తొలగించాలని షరతు పెట్టారని, ఇది ప్లాంట్‌ను అదానీ వంటి వారికి కట్టబెట్టే కుట్రలో భాగమేనని షర్మిల ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ఇది న్యాయంగా ఉందా అని ఆమె ప్రశ్నించారు. "ప్రధాని మోదీకి మీరు ఊడిగం చేస్తున్నారా? కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? మోదీతో లాలూచీ పడ్డారా? లేక ఈ కుట్రలో మీరూ భాగస్వాములా?" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## పట్టణంలోని మూడో వార్డు ఎస్టి కాలనీ చెందిన వారు టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్లో చేరిక



నల్లగొండ జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్). : నల్గొండ పట్టణంలోని 3వ వార్డు ఎస్ టీ కాలనీకి చెందిన బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుదవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నకిరేకంటి అశోక్ ,రాయి నగేష్, పెద్ది శివ, గోలి సైదులు , నకిరేకంటి సాగర్, నర్సింగ్ రవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు,3వ వార్డు ఇన్చార్జ్ గాలి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ శేషమ్మ గూడెం అధ్యక్షుడు దూడ లింగయ్య, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల: లోకల్ గైడ్: రాయికల్ మండల ఇటిక్యాల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల నిధులతో నిర్మించనున్న పల్లె దవాఖానా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో %ఐవీసూ% ప్రమోద్, ఎంపీడీవో చిరంజీవి,ఇంచార్జీ ఎమ్మెర్వో గణేష్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,కోల శ్రీనివాస్,రవీందర్ రెడ్డి, గన్నె రాజిరెడ్డి,డా.సతీష్,రవీందర్, మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు,గ్రామ మండల నాయకులు,ఆశా వర్కర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు ఇస్తారో టైం బాండ్ ప్రకటించాలి

**బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి.**




నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) : రైతు భరోసా రైతులకు ఎప్పుడు ఇస్తారో రాష్ట్ర ప్రభుత్వం టైం బాండ్ ప్రకటించాలని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఎకరానికి సంవత్సరానికి 15000 చొప్పున రైతు భరోసా ఇస్తామని మూడు ఖార్లు అయినా నేటి వరకు అమలు పరచలేదని విమర్శించారు. రైతులకు జవాబుదారీగా ఉండవలసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను పట్టించుకోవడంలేదని వాపోయారు. వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు కావలసిన విత్తనాలు మండల కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. రైతులు కోరిన విత్తనాలు సబ్సిడీపై అందించాలన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అమలు చేయా లేదని. కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం అమలు చేయడం లేదని విమర్శించారు. నకిలీ విత్తనాలు , కల్తీ విత్తనాలు అరికట్టుటకు జిల్లాల్లో ఐపీఎస్ అధికారులతో విజిలెన్స్ కమిటీ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేవలం తూర్పు మంత్రంగా ఆర్డిఓ స్థాయి వ్యవసాయ అధికారులతో కమిటీ వేయడం వల్ల ఉపయోగం లేదన్నారు. నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆపాటంగా ప్రకటించిన రైతు బోనస్ 500 రూపాయలు నీటికి రైతులు ఖాతాలలో అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలని కోరారు .ఈ విలేకరుల సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ నవీన్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నల్లగొండ టూ టౌన్ అధ్యక్షులు మిరియాల వెంకటేశం, నల్లగొండ వన్ టౌన్ అధ్యక్షులు గడ్డం మహేష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బిపంగి జగ్జీవన్ రామ్ తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ

- జడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత.



గద్వాల, లోకల్ గైడ్ : భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ అని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరి అన్నారు. నవ భారత నిర్మాత, భారతరత్న దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ సర్కిల్ నందు ఆయన విగ్రహానికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సరిత మాట్లాడుతూ పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుని, దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులని కొనియాడారు. వారి స్ఫూర్తిగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, నిరుద్యోగ యువతకు యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, రైతు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పులిపాటి వెంకటేష్, డి.ఆర్.శ్రీధర్, ఖాలీం, పటేల్ శ్రీనివాసులు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, కరాటే సత్యం, దడవాయి నర్సింహులు, జనార్ధన్ రెడ్డి, తిమోతి, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, కౌసర్ బేగ్, సతీష్, కీఫాయిత్, చేపల చిన్న, ఇలియాస్, మనోజ్, కృష్ణమూర్తి, జంగం శేఖరయ్య, నారాయణ, లక్ష్మణ్, తిమ్మప్ప తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా విప్లవోద్యమ అగ్ర శిఖరం కామ్రేడ్ జెన్ను




నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) : సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ప్రతిఘటన పోరాటయోధుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవోద్యమ అగ్ర శిఖరం, పీడిత ప్రజల ప్రియతమ నేత కామ్రేడ్ జలగం జనార్ధన్ అలియాస్ జెన్ను భాయ్ నాలుగవ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి అధ్యక్షతన కామ్రేడ్ జన్ను సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ జన్ను సార్ పీడిత వర్గాల కోసం, దున్నేవానికే భూమి నినాదంతో ఎర్రజెండా నాయకత్వంలో జరిగే పోరాటాలకు చిన్న వయసులోనే ఆకర్షితుడై విప్లవోద్యమంలోకి అడుగుపెట్టాడని అన్నారు. ప్రస్తుత సూర్యాపేట జిల్లా ఏపూరి గ్రామంలో నిరుపేద గీత కార్మిక కుటుంబంలో జన్మించిన జెన్ను సమాజంలో జరుగుతున్న దోపిడీ, పీడన, అసమానతలు రద్దు కావాలంటే విప్లవం ఒకటే మార్గమని భావించి, ఎర్రజెండా చేతపెట్టాడని కొనియాడారు. గ్రామాలలో పెత్తందారులు, దొరలు, భూస్వాముల, పటేల్ పట్వారిల ఆగడాలకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం ప్రజలను ఐక్యం చేశాడని తెలిపారు. భూ పోరాటాలు నిర్వహించి నిరుపేదలకు భూములు పంచిపెట్టాడని, సారా వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించి సారా కాంట్రాక్టర్లకు, ప్రభుత్వ పాలసీలకు వ్యతిరేకంగా ఉద్యమించాడని అన్నారు. ఊరూరా జీతగాల్ల సమ్మె, కూలి రేట్ల పెంపు లాంటి ఉద్యమాలకు నాయకత్వం వహించాడని కొనియాడారు. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించాలని, ఫీల్డ్ ఫైరింగ్, యురేనియం తవ్వకాలను ఉపసంహరించుకోవాలని బలమైన పోరాటాలను నిర్మించాడని అన్నారు. ఎస్.ఆర్.ఎస్పీ కాల్వ ద్వారా రైతాంగానికి సాగునీరు అందించాలని, ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాల భూములకు నీరు ఇవ్వాలని, కామినేని సూర్యనారాయణ జలదోపిడికి వ్యతిరేకంగా పోరాటాల నిర్మించాడని






అన్నారు. కామ్రేడ్ జన్ను నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలమైన పోరాటాలు జరిగాయని, జేఏసీ లో క్రియాశీలక పాత్ర పోషించాడని పేర్కొన్నారు. 40 సంవత్సరాలు విప్లవోద్యమంలో పనిచేశాడని అనేక నిర్బంధాలను, అరెస్టులను, జైలు జీవితాలను ఎదుర్కొనీ 14 సంవత్సరాలు రహస్య జీవితం గడిపాడని తెలిపారు .రాజ్యం, శత్రువుల నుండి ప్రాణహాని ఉందని తెలిసినా, పేద వర్గాల కోసం అహర్నిశలు కొట్లాడినాడని కొనియాడారు. ఒకవైపు శత్రువు దాడులు, మరోవైపు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో, గుండె నిర్భరంతో, పీడిత ప్రజల విముక్తి కోసం పని చేసిన విప్లవ దీశాలి అని అన్నారు. కామ్రేడ్ జెన్ను సార్ 2021 మే 21న కరోనా మహమ్మారి మూలంగా అమరుడయ్యాడని అన్నారు. కామ్రేడ్ జన్ను అందించిన పోరాట స్ఫూర్తితో బలమైన విప్లవ ఉద్యమాన్ని నిర్మించడమే జన్ను కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు బొంగరాల నరసింహ, రావుల వీరేష్, ఐ ఎఫ్ టి యు నాయకులు కత్తుల చంద్రశేఖర్, జానపాటి శంకర్, బొమ్మపాల అశోక్, తీగల నరసింహ, కత్తుల లింగస్వామి, కల్లూరి అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ జిల్లా లో పలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి **(లోకల్ గైడ్ ) :** హైదరాబాద్ మంచి రేవుల పి,ఎస్,ఆర్ గార్డెన్స్ లో జరిగిన ఖిల్లా ఘనపూర్ కమలోద్దీన్ పూర్ కి చెందిన బాలయ్య ఆహ్వానం మేరకు వారి కుమారుడు సాయి కుమార్ ముదరాజ్ మనీష వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మా రెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.విద్యార్థి నాయకుడు హేమంత్ ముదిరాజ్ దంపతులను ఆశీర్వదించిన

-మాజీ మంత్రి భారత రాష్ట్ర సమితి జిల్లా విద్యార్థి కో ఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ వివాహం తులసి తో ఆర్.జి.గార్డెన్ లో ఇట్టి వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీ శ్రేణులతో







కలసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆప్యాయంగా పలకరించి వారి వైవాహిక జీవితం సుఖంగా ఉండాలని, హేమంత్ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించిన వారి తల్లిదండ్రులు మండడి జయమ్మ రాములు కు శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్, వామన్ గౌడ్, రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,కె మాణిక్యం,రఘు వర్ధన్ రెడ్డి,ఉంగ్లం తిరుమల్, లక్ష్మి నారాయణ , నాగన్న యాదవ్,తిరుపతయ్య యాదవ్, శేఖర్, స్టార్ రహీం, నారాయణదాసు కిట్టు గౌస్, వహీద్,జోహెబ్ హుస్సేన్,కర్రే స్వామి,సూర్య వంశం. గిరి, సునీల్ వాల్మీకి,పెబ్బేరు సాయి, చిట్యాల రాము, మంద రాము, బంగలి రఘు, సబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి,గొర్ల ప్రేమ్,గాలిగాల క్రాంతి, జీవ ప్రశాంత్,గంగ ప్రసాద్,సంబు రవి,పుప్పాల లక్ష్మణ్ గౌడ్,పుప్పాల శివప్రసాద్ గౌడ్,భాను, తదితరులు పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలో 4 వ వార్డు బీ అర్ యస్ నాయకుడు రామ స్వామి ఆహ్వానం మేరకు వారి అన్న కుమారుడు శేఖర్ %ఁ% లావణ్య వివాహానికి హాజరైన మాజీ మంత్రి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్ రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,గులాం ఖాదర్ బండారి కృష్ణ తిరుమల్ నీల స్వామి సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్ సునీల్ వాల్మీకి, రామస్వామి,ఇమ్రాన్, చిట్యాల రాము,బాలరాజు నరేందర్, శివకుమార్,ముని, తదితరులు పాల్గొన్నారు. పాన్ గల్ లో జరిగిన పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన



-మాజీ మంత్రి పాన్ గల్ మండలం కెఎమ్ఆర్ గార్డెన్స్ లో జరిగిన పల్లె అలివెలమ్మ శేఖర్ రెడ్డి కుమార్తె హరిత %ఁ% శరత్ కుమార్ రెడ్డి ల వివాహానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాన్ గల్ మండలం బుచ్చి రెడ్డి పల్లి లో జరిగిన కోమరి నిర్మలమ్మ %ఁ% సత్య నారాయణ కుమారుడు శివ ప్రసాద్,పద్మజ ల వివాహానికి హాజరైన మాజీ మంత్రి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు మాజీ మంత్రి వెంట జలీల్, దేవేంద్రం నాయుడు , దశరథ%శీ% నాయుడు , వెంకటయ్య, చిన్న వెంకటయ్య, శేఖర్, ఉపేందర్, రుణ మాఫీ, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు వనపర్తి పట్టణంలో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వనపర్తి పట్టణంలో 4 వ వార్డు బీ అర్ యస్ నాయకుడు రామ స్వామి ఆహ్వానం మేరకు వారి అన్న కుమారుడు శేఖర్ %ఁ% లావణ్య వివాహానికి హాజరైన మాజీ మంత్రి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మాజీ మంత్రి వెంట వాకిటి శ్రీధర్ రమేష్ గౌడ్,నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్ సమ్మద్ గులాం ఖాదర్ బండారి కృష్ణ తిరుమల్ నీల స్వామి సూర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్ సునీల్ వాల్మీకి ,రామస్వామి,ఇమ్రాన్, చిట్యాల రాము,బాలరాజు నరేందర్, శివకుమార్,ముని, తదితరులు పాల్గొన్నారు. వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వనపర్తి మండలం సవాయి గూడెం గ్రామం గుండాల రాములమ్మ , రాములు గార్ల కుమారుడు బీ అర్ యస్ పార్టీ కార్యకర్త గుండాల జైపాల్ %ఁ% సురేఖ వివాహానికి హాజరైన మాజీ మంత్రి నూతన వధూ వరులను ఆశీర్వదించిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి కొంగరి మాణిక్యం, దేగ మహేశ్వర్ రెడ్డి, ఎం రామ్ మోహన్ రెడ్డి, టీ రామకృష్ణ, దేగ ప్రభాకర్ రెడ్డి, దేగ చంద్రశేఖర్ రెడ్డి, వీర స్వామి, చిట్యాల రాము, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ

రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్..





హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 21: ఆర్థిక సరళీకృత విధానాలతో దేశాన్ని బలమైన ఆర్థిక దేశంగా నిలబెట్టారు యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారు పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు గుర్తు తెచ్చుకున్నారు తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్ కు గట్టి గుణపాఠం చెప్పారు మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేశారు కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్ కు బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు వేశారు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారు మేం బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి మద్దతు తెలిపాం ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ ని విమర్శిస్తున్నారు తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్ రెడ్డి రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తున్నారు సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు సంకుచిత మనస్తత్వం కలిగి కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు మేం కట్టుబడి పనిచేస్తాం.

## హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 21: మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ, పోలీస్?, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ఆదేశించారు.

## మిషన్ భగీరథ పైపులైన్ వెంటనే పునరుద్ధరించాలి...

పార్కులలో సదుపాయాలు కల్పించాలి....




మంచిర్యాల ప్రతినిధి. **(లోకల్ గైడ్ ) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి 28వ వార్డులో మిషన్ భగీరథ పైపు లైన్ పనులు వెంటనే పున ప్రారంభించాలని ఎంసిపిఐయు నాయకులు మున్సిపల్ కమిషనర్ కు బుధ వారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసుల వెంకటేష్ మాట్లాడుతు పైప్లైన్ పనులు మధ్యలోనే నిలిపివేయడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలి పారు. పైపుల నిర్మాణం కోసం బస్తీలో ఇష్టారాజ్యంగా గుంతలు తవి పనులు నిలిపివేయడంతో స్థానిక ప్రజ లకు ఇబ్బం దిగా మారిందని పేర్కొన్నారు.దీంతో ప్రతిరోజు వృద్దులు,చిన్నపిల్లలు ప్రమాదాల బారిన పడు తు గా యాల పాలవుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వార్డులో మిషన్ భగీ రథ పైప్ లైన్ పనులు పునరుద్ధరించాలని,అదేవిధంగా బెల్లంపల్లిలో ఉన్న పార్కులలో సౌకర్యాలు లేక ఆట వస్తు వులు విరిగిపోయి పిల్లలు సెల్ ఫోన్ ల బారినపడి అనేక రోగాల పాలవుతున్నారని వెంటనే పార్కులలో సౌక ర్యాలు మెరుగుపరచాలని కోరారు.లేనియెడల ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తా మని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

## ఆంజనేయ స్వాములకు భూకబ్జా బాధితుల భిక్ష



మంచిర్యాల ప్రతినిధి :(**లోకల్ గైడ్** ) :మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ళ శివారులో తమ భూములు కబ్జా అయ్యాయని కబ్జాదారుల మనసు మార్చి తమ భూములకు తమకు ఇచ్చే విధంగా వారి మనసు మార్చి తమకు న్యాయం జరిగే విధంగా కబ్జాదారుల మనసులు మార్చాలని భూకబ్జా బాధితులు బుధవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో వినూత్న కార్యక్రమం చేపట్టారు.290సర్వే నంబర్ భూమిలో వెంచర్ ఏర్పాటు చేసినప్పుడు ఏర్పాటు అయిన భక్తాంజనేయ స్వామి హనుమాన్ దేవాలయంలోనీ 50మంది స్వాములకు 290సర్వే నంబర్ బాధితులు (కబ్జాకు గురి అయినా)అందరి సహకారంతో ఆంజనేయ స్వాములకు స్వామి భిక్ష ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా 290సర్వే బాధితులు మాట్లాడుతు కబ్జాకు గురైన తమ భూములు తమకు తిరిగి వచ్చే విధంగా ఆంజనేయ స్వామి తమ అందరికీ శక్తిని,అనుగ్రహాన్ని ప్రసాదించాలని ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా తమకు స్వామి అనుగ్రహంతో న్యాయం జరిగేలా ప్రార్థించాలని దేవాలయంలోని స్వాముల నుండి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.



వనపర్తి (**లోకల్ గైడ్** ): బుధవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు వనపర్తి జిల్లాకు మొత్తం 126.34 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు. కాగా 28110 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వనపర్తి నియోజక వర్గానికి రూ,72.03 కోట్లు మంజూరు



కాగా 15388 దరఖాస్తులు వచ్చాయి. మక్తల్ నియోజవర్గానికి సంబంధించి 14.00 కోట్లు మంజూరు కాగా 3114 దరఖాస్తులు రావడం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గంలో 4334 మంది దరఖాస్తులు చేసుకోగా 9.24 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. కొల్లాపూర్ నియోజకవర్గానికి రూ. 22.19 కోట్లు మంజూరు చేయగా 5274 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ శాఖలకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మే చివర నాటికి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి అఫ్జలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి పుస్తెల మట్టెలు..




మంచిర్యాల ప్రతినిధి.(**లోకల్ గైడ్** ) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని పాతబెల్లంపల్లి నివాసి జంగిడి కీర్తన వివాహం సందర్భంగా మానవతా దృక్పథంతో తనవంతు సహాయంగా నిత్య ఆసుపత్రి నిర్వాహకులు కోమురవెల్లి శ్రీధర్ పుస్తలు,మట్టెలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారకూరి రాంచందర్ అభ్యర్థన మేరకు తన వంతు సహాయం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి సీనియర్ నాయకులు నల్ల రవి,జైపాల్ రెడ్డి,గ్రామపెద్దలు,స్థానికులు హాజరై నవ వధువును ఆశీర్వదించి, అడిగిన వెంటనే సహాయం అందజేసిన శ్రీధర్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సమాజంలో పేదరికంతో బాధపడే వారికి సహాయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాని,ఇలాంటి సందర్భాల్లో సహాయపడే అవకాశం రావడం తనకు ఆనందం కలిగించిందని అన్నారు. ఉందని పేర్కొన్నారు.సహాయం కోరిన వెంటనే స్పందించిన ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.కారుకూరి రామచందర్ మాట్లాడుతు ప్రస్తుత సమాజంలో నేటి యువత శ్రీధర్ సేవా దృక్పథాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సేవా భవంతో మెలగాలని కోరారు.ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మంచి భావోద్వేగాలను రేకెత్తిస్తాయని,అదేవిధంగా యువతకు స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి.

**ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్.**

**నల్గొండ జిల్లా కేంద్రంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి.**

**పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శంకర్ నాయక్.**



నల్గొండ జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్) : భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు వీటి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. పార్టీ శ్రేణులంతా రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దవూర మండలంలో వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై నాగార్జునసాగర్ లో స్థల పరిశీలన

### నాగార్జునసాగర్ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన

నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్




రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి నాగార్జునసాగర్ వద్ద





స్థలాన్ని పరిశీలించారు. పెద్దవూర మండలం చలకుర్తిలో ఉన్న ప్రభుత్వ భూమి (ఎన్ఎస్ పి) ని ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్వహిస్తుండగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గల అవకాశాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించి తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల లో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్





పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, మట్టి అన్నిటిని తొలగించి శుభ్రంగా చేయాలని, ర్యాంపుతో సహా, టాయిలెట్స్ , తాగునీరు,విద్యుత్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని తనిఖీ చేశారు. దాంతోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ,మందుల స్టాక్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలానికి సంబంధించి, భవిత కేంద్రం లో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దఊర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి ,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# శాంతియుత వాతావరణం లో పండగలు జరుపుకోవాలి

**-మత పెద్దలతో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్,**

**-పశువుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**-సోషల్ మీడియాలో మత ఘర్షణలు రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తప్పవు,**



వనపర్తి లోకల్ గైడ్, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే వనపర్తి జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగలను సోదర భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్, హనుమాన్ జయంతి పండుగల సందర్భంగా బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో మతపెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మత సామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 3 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు



వాలిడ్ డాక్యుమెంట్స్ ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు. ప్రధానంగా జిల్లాలో ఏచిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ , పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ శాంతి సంఘ సమావేశంలో వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి మున్సిపల్ కమిషనర్, ఎన్ వెంకటేశ్వర్లు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,వనపర్తి పశువైద్యశాఖ ఏడి, మీరజ్ అహ్మద్, వెటర్నరీ డాక్టర్, మల్లేష్, జిల్లాలోని గోషాల నిర్వహకులు, వివిధ కులాల మత పెద్దలు పాల్గొన్నారు.

## పుణ్యశ్లోక లోకమాత అహల్య బాయి హెూల్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన బిజెపి మహిళా నాయకులు



నల్లగొండ జిల్లా ప్రతినిధి.(లోకల్ గైడ్) : జాతీయ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ రోజు పాతబస్తీ లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో పుణ్య శ్రీ లోకమాత రాణి అహల్యా బాయి హెూల్కర్ 300 వ జయంతి వేడుకల్లో భాగంగ వేద మంత్రాలతో అర్చన చేయించి హారతి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకమాత ఆహల్య బాయి హెూల్కర్ గారు చేసిన సేవలను మరువలేనివి వీర వనిత ధర్మరక్షణకై నడుం బిగించి మొగలులు ధ్వంసం చేసిన ఎన్నో దేవాలయాలను పునర్నిర్మించుకుంటూ ప్రజలలో హిందూ మతం పై అవగాహన పెంచుతూ ఎన్నో ధార్మిక సేవలు నిర్వహిస్తూ ప్రజలకు హిందూ ధర్మ విశిష్టతను తెలియచేస్తూ మహిళను ఉత్తేజపరుస్తూ దేశంలో చేనేత వృత్తి దారులకు మద్దతు గా చేనేత వస్త్రాలను వాడాలని ప్రచారం చేస్తూ ప్రజా సేవకై ఎనలేని సేవలు చేస్తూ భారత దేశ అభివృద్దే లక్ష్యంగా ప్రత్యర్థులపై విరోచితంగా పోరాడుతూ శత్రువులను చీల్చి చెండాడే రాణిగా పేరుందిన రాణి అహల్య భాయి జయంతి సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్న నరేంద్ర మోడీ గారి పాలనలో మహిళలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తూ వారికి ఉన్నతమైన స్థానం కల్పిస్తూ దేశ ప్రథమ పౌరురాలుగా ఒక మహిళను నియమించడం అనేది గర్వించదగ్గ విషయం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొండేటి సరిత,రావిళ్ళ కాశమ్మ, తార,కొప్పు జయ శ్రీ,నీవెర్స్ నీరజ భాగ్యమ్మ,యాదమ్మ,ముంత పద్మ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గడ్డం మహేష్,మిర్యాల వెంకటేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరేల్లిచంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు,జిల్లా కోశాధికారి మోహన్ రెడ్డి,దాసోజు యాదగిరచారి,యువ మోర్చ నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి శాంతి స్వరూప్, శివ,అక్కనపల్లి బలరాం నరాల శంకర్,కటకం మహేష్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓ ప్రభుత్వమా మాపై కక్ష సాధింపు చర్య మానేయండి. బిల్లులు చెల్లించండి .

**తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) : తెలంగాణ ప్రభుత్వం మాపై ఎక్సాసాధింపు చర్యలు మానుకొని బిల్లులు చెల్లించాలని తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సురివి యాదయ్య గౌడ్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ వినతి పత్రం సమర్పించి విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. ఇప్పటికే అనేకమంది సర్పంచులు అప్పులు చేసి వడ్డీలకు డబ్బులు ఇచ్చిన డబ్బులు చెల్లించినందుకు వారితో వేధింపులు భరించలేక అనేకమంది సర్పంచులు సూసైడ్ చేసుకున్నారు కొంతమంది సర్పంచులు మరణించడం జరిగిందిఅని ,ఇంకా సర్పంచుల కుటుంబాలు అప్పుల బాధతో చిన్న బిన్నమవుతున్నవి కావున సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య కార్యదర్శి కేశ బోయిన మల్లయ్య ,మెడబోయిన గణేష్ పద్మా రరెడ్డి బీరప్ప రవి పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు హాజరైన బండి సంజయ్, హైకోర్టు జడ్జ్ నర్సింగ రావు



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే21:: కాలేశ్వరం త్రివేణి సంగమంలో సరస్వతి పుష్కర స్నానం ఆచరించిన కేంద్ర మాత్యు బండి సంజయ్, హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింగారావు. కాళేశ్వరం పుష్కర స్నానానికి, దర్శనానికి సతీసమేతంగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి నందికొండ నరసింగరావు పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాకు చెందిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి అఖిల, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ న్యాయమూర్తి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ న్యాయమూర్తి దంపతులకు సరస్వతి మాత చిత్రపటాన్ని అందజేశారు.

## తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా అయోధ్య రెడ్డి



హైదరాబాద్ (లోకల్ గైడ్ )మే 21:తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బోరెడ్డి అయోధ్యరెడ్డి బుధవారం నాడు నాంపల్లిలోని సమాచార హక్కు చట్టం కార్యా లయంలో కలిసి చిన్న, మధ్యతరహా దినపత్రికలు మ్యాగజైన్స్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు చెప్పారు

# దేశంలో ఐటిరంగాన్ని పరిచయం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ




మంచిర్యాల ప్రతినిధి.(**లోకల్ గైడ్** ) : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నాడు దేశానికి పరిచయం చేసిన సాంకేతిక పరిజ్ఞానమే దేశాన్ని రక్షణ కవచంలా నేటికీ కాపాడుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయన ఆశయాలను కొనసాగిస్తు,ఆయన బాటలోనే క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడిగా సేవలందించిన మహనీయుడని అన్నారు.దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికి,ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనకే దక్కిందని ప్రశంసించారు.ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తీసుకురావడం,దేశ యువతను సాంకేతిక రంగం వైపు మళ్లించమే కాకుండా ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతీయులనే సిఈఓ లుగా ప్రాతినిధ్యం వహించే స్థాయికి భారతదేశాన్ని ముందుకు నడిపించారని అన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.నవభారత నిర్మాత సృష్టికర్త దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు అని,బడుగు బలహీన వర్గాల కోసం అట్టడుగు వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారని,ఈ దేశప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం తెలిస్తే అలాంటి వారిని పార్టీ నుండి తక్షణమే తొలగిస్తామని నాయకులను,కార్యకర్తలను హెచ్చరించారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో తాము వెనుకబడి ఉన్నామని ఇకనుండి మెరుగుపరుచుకుంటామని తెలిపారు.పార్టీలో ఎటువంటి సమస్యలు ఉన్న నాయకులు తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని,సామాజిక మాధ్యమాలలో చర్చలు జరపవద్దని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన

-సీఎంఆర్ఎఫ్ 503 మందికి లబ్ధిదారులకు 12,62,6000 కోట్ల చెక్కులను,

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 201మంది కి సంబంధించి 20122316 కోట్ల చెక్కులను,

కాంగ్రెస్ తోనే సర్వతో ముఖాభివృద్ధి, -ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





వనపర్తి (**లోకల్ గైడ్** ) : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రాంతాలు సైతం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కళ్యాణసాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతో భివృద్ధి సాధిస్తుందని, మారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారు. పల్లె



ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం ఎమ్మెల్యే లు, ఎంపి లు, మంత్రులు, తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీ రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన 503 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 12626000 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించి 20122316 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మా మున్సిపల్ మార్చి వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను పెట్టుబడిదారులకు పంచుతున్న మోడీ

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.**





నల్లగొండ జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్.) : దేశానికి అన్నం పెట్టే రైతులకు, శ్రమ ద్వారా సంపదను సృష్టించే కార్మికులకు వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ గుత్త పెట్టుబడిదారులకు మాత్రం లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మోడీ అప్పనంగా పంచి పెడుతున్నారనీ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వన్నీ విమర్శించారు. కొండ మల్లెపల్లి మండలం చింతకుంట్ల లో జరిగిన సిపిఐ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అసమానతలు పెరుగుతున్నాయనీ, 5 శాతం జనాభా కల్గిన కార్పొరేట్, పెట్టుబడిదారులు, బడా వ్యాపారస్తుల సంపద 70, శాతం పెరుగగా, మరోప్రక్క పేద, మధ్యతరగతి కార్మికవర్గం నుండి వచ్చిన 50 శాతం మందికి, సంపదలో కేవలం 3 శాతంతో కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం అసమానతలను పెంపొందిస్తుందని వారు విమర్శించారు. పేదలను, మరింత పేదలుగా, ధనవంతులను మరింత ధనవంతులుగా చేసే కుట్రలో భాగంగానే అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుత పాలనలో పదేళ్లకు పైగా పేదరికం 17 శాతానికి పెరిగింది. ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నిర్వహించిన సర్వేలలో అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం 2018లో 70 శాతం కుటుంబాలు కనీస ప్రమాణాల కంటే కడు పేదలుగా జీవిస్తున్నారన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని. నేడు నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని, శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయన్నారు. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయని 2023లో పాలకులు కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మాఫీ చేశారు. 10 సంవత్సరాల కాలంలో దాదాపు 17 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడిదారుల రుణాలను కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు, 2024 - 25 బడ్జెట్లో వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు కూడా కేటాయించలేదన్నారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్రప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందనీ, ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మిక కుటుంబాలు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నది. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతున్నదనీ ,నేషనల్ మానిటైజేషన్ పైన్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదన్నారు .ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతూ సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేసిందన్నారు. కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడిందని వారు పేర్కొన్నారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి (మినిమం సపోర్ట్ ప్రైస్) చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదన్నారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని,3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన చెన్నంనేని పెల్లి లో మండల మహాసభ జరుపుతున్నామని పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కల్లు చరణ్ రెడ్డి, పన్నాల శ్రీనివాస్, శాఖ కార్యదర్శి టేకులపల్లి వెంకటయ్య, ఐతరజు కాషయ్యా,మధు,ఇద్దయ్య, మీనమ్మా,బుచ్చయ్య, మల్లేష్ రాములు,సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాల పునరుద్ధరణకు పాటుపడిన -మరాఠా యోధురాలు రాణి అహల్యాబాయ్ హెూల్కర్‌బిజెపి రాష్ట్ర నాయకురాలు నాగ పరిమళ




వనపర్తి (**లోకల్ గైడ్** ) : బుధవారం జిల్లా కేంద్రం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో లోకమాత అహల్య భాయి హెూల్కర్ 300 జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకురాలు అహల్య భాయ్ హెూల్కర్ రాష్ట్ర సమన్వయకర్త నాగ పరిమళ మాట్లాడుతూ మరాఠా రాజవంశానికి చెందిన రాణి అహల్య బాయి తన పదవ యేట మరాఠ్వాడ సర్దార్లలో ప్రముఖుడైన మల్కర్ రావు హెూల్కర్ కుమారుడు ఖండే రావు హెూల్కర్ తో వివాహం జరిగిన కొంతకాలానికే భర్త యుద్ధంలో మృతి చెందడంతో సతీసహగమనానికి సిద్ధమైన అహల్యాబాయిని మామ మల్కర్ రావ్ అడ్డుకొని యుద్ధ విద్య, రాజనీతి పరిపాలనలో శిక్షణను ఇచ్చాడని తదనంతరం కొంతకాలానికి మామ మల్కన్ రావు ఏకైక కుమారుడు మాలోజీ మృతి చెందడంతో ఇండోర్ రాజ్య పాలనా బాధ్యతలను అహల్యాబాయ్ చేపట్టారని వివరించారు. అహల్యాబాయి ఇండోర్ రాజ్య పాలన చేపట్టడం పట్ల మారాట్వాడి సర్దార్లు అభ్యర్థన చెప్పినప్పటిక నాటి పిష్వా మాధవరావు అండతో 1967 నుంచి 1979 వరకు పాలించారని ఆ సమయంలో దేశంలో ముస్లిం రాజుల ఆగడాలకు బెంబేలెత్తిన ప్రజలు మరణించడం లేదా మతాన్ని మార్చుకోవడం జరిగిందని దేవాలయాలను మసీదులుగా మారుస్తున్న కాలంలో రాణి అహల్యాబాయ్ తన సంస్థానం నుండి వచ్చిన ఆదాయంతో దేశంలో అనేక సంస్థానాలలో హిందూ దేవాలయాలను నిర్మించారని స్వతహాగా

శివుని భక్తురాలైన అహల్యవాయి సేవకు దానధర్మాలకు మారుపేరుగా నిలిచారని ముస్లిం రాజుల దాడులతో శిథిలమైన



కాశీ,ద్వారక, మధుర, ఉజ్జయినీ, రామేశ్వరం అయోధ్య హరిద్వార్, కృశ్నేశ్వర్ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించారని ఆమె చేసిన సేవలకు భారత ప్రభుత్వం రాణి అల్యాబాయ్ వోల్కర్ పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని మొదలు పెట్టారని ఇండోర్ విమానాశ్రయానికి రాణి అహల్యాబాయ్ హెూల్కర్ అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేశారని వారు చేసిన సేవలు భవిష్యత్ తరాలు కూడా గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మిఓబిసి మోర్చా రాష్ట్ర అధికారు ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ జిల్లా నాయకులు శ్రీమతి సుమిత్రమ్మ బండారు కుమారస్వామి ఏ.సీతారాములు విష్ణువర్ధన్ రెడ్డి పెద్దిరాజు మనివర్ధన్ సాగర్ బోయల రాము కదిరే మధు అశ్విని రాధ వారణాసి కల్పన ఎండి ఖలీల్ రాఘవేందర్ గౌడ్ రవి నాయక్ ప్రవీణ్ కుమార్ కవిత సూగురు లక్ష్మి సరోజ రాజశేఖర్ గౌడ్ నవీన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గత 17 నెలలుగా పాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ము లేదు

## మాజీ మంత్రి., టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్) : గత 17 నెలలుగా పాలన చేతగాక, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ములేదు అని మాజీ మంత్రి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ వివాహానికి హాజరై ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం తీసుకునే కమిషన్ల మీద ఇవ్వాళ రాష్ట్రము మొత్తం గగ్గోలు పెడుతుంది అని ఆరోపించారు. చిన్న చిన్న వర్క్ చేసుకునే కాంట్రాక్టర్స్ సెక్రటేరియట్ కి వచ్చి 20%, 30% కమిషన్లు తీసుకునే ప్రభుత్వం అని ధర్నాలు చేసారు అని అన్నారు. చివరకు మంత్రులు, ఎమ్మెల్యే లు సైతం కమిషన్లు లేనిది, పైసలు లేనిది ఈ ప్రభుత్వంలో పనులు కావడం లేదని బహిరంగంగానే చెప్తున్నారు అన్నారు . ఇలాంటి కమిషన్ల గురించి ప్రజల దృష్టిని మళ్లించడానికి కమిషన్ల ఏర్పాటు నోటీసులు అంటూ డ్రామాలు చేస్తుంది ప్రభుత్వం అన్నారు .ప్రజా పాలన కాస్త కమిషన్ల పాలనగా మారిపోయింది. ఇదంతా మీ మంత్రులు, ఎమ్మెల్యే లు, కాంట్రాక్టర్లు చెప్తున్నదే అన్నారు . రేవంత్ రెడ్డిని నల్లగొండ రైతుల తరుపున, ప్రజల తరుపున అడుగుతున్నా అని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ కూలి పోయి రేపటితో మూడు



నెలలు అవుతుంది అన్నారు . ఇక్కడ సమర్థవంతమైన సీఎం ఉండి ఉంటే మంగళగ్రాహంలో మనుషులు చిక్కుకుపోయినా అక్కడి నుంచి తెచ్చే వాళ్ళు అన్నారు. కానీ మీ కమిషన్ల కక్కుర్తి తో ఎస్ ఎల్ బి సి సొరంగం కూలి పోతే అందులో చుక్కుకుపోయిన వారి శవాలను తీయలేక పోయారు అను విమర్శించారు .కనీస ఆ పనుల్లో ఏమి జరిగిందో చెప్పే పరిస్థితి లేదు అన్నారు.సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలి పోతే ఇప్పటి వరకు అందుకు కారణమైన సంస్థపై విచారణ లేదు... చర్యలు లేవు అన్నారు .కాంగ్రెస్ వచ్చాక వాట్టెం పంపుహౌస్ మునిగితే దానిపై చర్యలు లేవు.పెద్దవాగు ప్రాజెక్టు రెండు సార్లు కొట్టుకుపోతే దాని మీద చర్యలు లేవు.కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టు ను విఫల ప్రాజెక్ట్ గా ప్రచారం చేసే కుట్రలు చేస్తున్నాయి. ప్రజలకు అన్ని వాస్తవాలు తెలుసు అన్నారు . ఈ దేశంలోని చట్టాల మీద, న్యాయవ్యవస్థ మీద మాకు నమ్మకం ఉన్నది అన్నారు.కమిటీల పేరిట, కమిషన్ల పేరిట కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీ ల నుంచి ప్రజల దృష్టి మళ్లీస్తున్నారు అను విమర్శించారు . 420 హామీల అమలను పట్టించుకోవడం లేదు... వీటి అమలు కోసం ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే సమస్యే లేదు అన్నారు .ఎప్పుడిస్తారు... 4వేల రూపాయల పెన్షన్స్ అని పెన్షనర్లు అడుగుతున్నారు.ఎపుడిస్తారు తులం బంగారం అని ఆడబిడ్డలు, వాళ్ళ తల్లిదండ్రులు అడుగుతున్నారు. ప్రతి ఒక్క హామీని అమలు చేసే వరకు వదలం ఈ ప్రభుత్వాన్ని అని అన్నారు. మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా... ఎన్ని డ్రామాలు ఆడినా అవన్నీ దూది పింజాల్లా తెలిపోతాయి అన్నారు .ముమ్మాటికీ న్యాయం, ధర్మం గెలుస్తాయి. తెలంగాణ కు మేలు చేసిన వారిని ఆ దేవుడు కాపాడుతాడు అన్నాడు.17 నెలల నుంచి ఎన్ని చిల్లర వేషాలు వేసినా ప్రజలు నమ్మరు.మీ త్రీ డి మంత్రం ఎక్కువ రోజులు నడవదు. డిసెపేషన్, డిస్ట్రెక్షన్, డిస్ట్రాక్షన్ అనే మీ ఆలోచన ఎక్కువ రోజులు నడవదు.ముమ్మాటికీ తెలంగాణ ప్రజలు తిరగబడి స్కంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారు అని హెచ్చరించారు. ఈ వివాహ వేడుక కార్యక్రమంలో మాజీమంత్రి గుంతకల్ రెడ్డి ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి. -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : **(లోకల్ గైడ్ )** : రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగియడంతో బుధవారం కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, సాధాబైదామా, పేరు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రేపటి నుంచే చర్యలు చేపట్టాలని, దరఖాస్తుదారులను ఇయరింగ్‌కు పిలిపించి, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఏజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసి వర్షాకాలం లోపు లబ్ధిదారులు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





నల్లగొండ జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్) : కనగల్ మండలం తేలకంటి గూడెం లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులు వర్షాకాలంలోపు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె తేలకంటి గూడెంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఈ సంవత్సరం జనవరి 26 న కనగల్ మండలం, తేలకంటి గూడెం లోని ఇండ్లు లేని 107 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఇందులో 71 ఇండ్లు గ్రౌండ్ కాగా , ప్రస్తుతం 48 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో ,రెండు రూఫ్ స్థాయిలో ఉన్నాయి .44 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు బిల్లుల చెల్లింపులు చేయడం జరిగింది. ఇండ్లను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన అన్ని ఇండ్ల నిర్మాణాలన్నింటిని వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ సంవత్సరాలనుండి గుడిసెల్లో జీవిస్తున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా, ఇంత త్వరగా ఇండ్లు కట్టించి ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకుగాను వారు రాష్ట్ర ప్రభుత్వానికి ,జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు . జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశము

కామారెడ్డి :లోకల్ గైడ్ :కామారెడ్డి జిల్లా ఇసుక కమిటీ సమావేశం కలెక్టరు ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఇట్టి సమావేశములో హస్గుల్, కుర్లా గ్రామాలకు స్టానిక అవసరాలకు సంబం ధిం చి ఇసుక లభ్యత , దాని పర్యావరణ అనుమతులు, మట్టికీ సంబ%శీ%ధి%శీ%చి కనీస పరిమాణము లో స్థానిక అవసరాలకు తహసిల్దారులకు అనుమతి ఇచ్చి సులబమైన పద్ధతి మరియు ఇసుక రవాణా నియంత్రించడం లో చెక్ పోస్టులు పెట్టేందుకు కావలసిన ఏర్పాట్ల గురించి మొదలగునవి చర్చించడము జరిగింధి. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ వి. విక్టర్ అదనపు కలెక్టర్, కె.ఎన్. రెడ్డి, అడిషనలు , నాగేశ్, సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలుమాను, ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్ మరియు ఇతర అదికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఐదు రోజులు పాటు భారీ వర్షాలు..



హైదరాబాద్: ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.. ఉత్తర కర్నాటక-గోవా తీరాల వెంబడి తూర్పు మధ్య అరేబియా సముద్రంపై నున్న ఉపరితల ఆవర్తం నుంచి కోస్తాంధ్ర వరకు ద్రోణి సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను ఆనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కిలో మీటర్ల విస్తరించి ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో బుధవారం నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడుతాయని తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. అలాగే, శుక్ర, శని, ఆదివారాల్లోనూ హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ తెలంగాణ లోని పలు ప్రాంతాల్లో వానలు పడుతాయని వాతావరణ శాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది..

## వరంగల్ ఎంజిఎం సెంటర్లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



వరంగల్ టౌన్ (లోకల్ గైడ్) : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా ఎంజిఎం సెంటర్లో రాజీవ్ గాంధీ విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటినరేంద్ర కుమార్, బసవరాజు శ్రీమాన్, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, కరాటే ప్రభాకర్, గోరంటల రాజు,బూర నటరాజు, జన్ను వేణు,కూరాకుల చంద్రశేఖర్,శివ,వంశీ లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంతం,మార్త ఆంజనేయులు, శ్వేత, బాబు,స్వరాజ్, పెండ్యాల కొమురయ్య,తోట బాలరాజు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




వరంగల్ (లోకల్ గైడ్ ) : నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు నేషనల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో సుమారు 60 మందితో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని వరం గల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీ ఎస్ అధికారి కేఆర్ నాగరాజు.అనంతరం రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలను అంద జేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, యూత్ అధ్యక్షుడు.తదనంతరం తలసేమియా వ్యాధితో బాధ పడుతు చికిత్స పొందుతున్న వారిని సందర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లా డుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్క యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యుడు ఈవి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అశ్విన్ రాథోడ్, రమాకాంత్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ నేహాల్, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్, జిల్లా, మండల, డివిజన్, గ్రామ యూత్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



వరంగల్ (లోకల్ గైడ్ ) : నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును 'ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాటిస్తున్న మనమంతా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడుతూ, దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ తీసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు రిజర్వాయర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



జనగామ(లోకల్ గైడ్): పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో ఉన్న ప్రధాన నీటి వనరుల్లో ఒకటైన చెన్నూరు రిజర్వాయర్‌ను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పరిశీలించారు. రిజర్వాయర్ యొక్క నీటి నిల్వ స్థితి, ప్రస్తుత పరిస్థితులు, సాగునీటి సరఫరా సామర్థ్యం, భవిష్యత్తు అవసరాలను గురించి వారు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు సాగునీటి కొరత లేకుండా చూసే క్రమంలో రిజర్వాయర్ కీలక పాత్ర పోషిస్తోందని,అందువల్ల దీని నిర్వహణ, శుభ్రత, గట్టి నిర్మాణం తదితర అంశాలను కచ్చితంగా పరిశీలించి, అవసరమైన అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం దృష్టి సారించనుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, రైతులు, తదితరులు,పాల్గొన్నారు.

## అప్పాజీపేట లో పిడుగుపాటుకు మహిళా రైతు మృతి



నల్లగొండ. **(లోకల్ గైడ్ )** : నల్గొండ మండలం అప్పాజిపేట పరిధిలోని బంటుగూడెంలో బుధవారం మధ్యాహ్నం పిడుగుపడి మహిళా రైతు జాల బిక్షవమ్మ (46) మృతి చెందింది. వ్యవసాయ బావి వద్ద తోటలో పనిచేస్తుండగా ఆకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంలో ఆమెపై పిడుగుపడటంతో అక్కడికక్కడే చనిపోయింది. మృతురాలికి భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు. గ్రామంలో పిడుగుపడడంతో రైతులు, కూలీలు భయాందోళనకు గురయ్యారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అభిప్రాయపడ్డారు. బుధవారం ఆత్మకూరు మండలం కేంద్రం లోని స్వర్ణ భారతి మండల సమైక్య ద్వారా పాఠశాలలకు యూనిఫాం అందించే యూనిఫామ్ తయారీ చేయు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సమైఖ్య సంఘాల మహిళలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి ద్వారా రోజుకు ఎనిమిది గంటలు పని దినములలో 24 పాఠశాలలకు చెందిన యూనిఫాంలు తయారుచేయడాన్ని ఆమె అభినందించారు. పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫామ్‌లు తయారు చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలను గ్రూపుల వారిగా ఏర్పడి సమైక్యంగా ఏ పని చేపట్టినప్పటికీ విజయం సాధించడం తధ్యమని ఆమె అన్నారు. యూనిఫామ్ తయారు చేయడంలో మరింత వేగం పెంచి సకాలంలో దుస్తులు అందించే విధంగా మహిళలు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం స్వర్ణ భారతి మండల సమైక్య కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కంపెనీలో అవకాశం రాని మహిళలు నిరుత్సాహ పడవద్దు మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు.డిఆర్డిఓ మేనశ్రీను మాట్లాడుతూ మెగా టెక్స్టైల్ పార్కులో శిక్షణ పూర్తి అనంతరం ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకుగాను శిక్షణ కాలములో పూర్తి నైపుణ్యం పొందే విధంగా మహిళలు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఉద్యోగ అవకాశాలు రానివారు నిరుత్సాహపడకుండా వారిని నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర మూర్తి, ఎంపిఓ విమల, ఏపిఎం లలిత, మహిళా సమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా షెడ్యుల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం.నరసింహస్వామి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): 2024-25 సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో చదువుతున్న ఎస్సీ /ఎస్టీ/ బీసీ/ ఓసి/ఈ బి సి విద్యార్థులు పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్ కొరకు ఆఖరి తేదీ 31. 05.2025 ఉన్నందున తెలంగాణ ఈపాస్ అఫీషియల్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోగలరని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యవసాయ శాఖ పథకాల పై సమీక్షా




కామారెడ్డి :లోకల్ గైడ్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాల పై జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ మరియు డిఆర్డిఓ ఏపీఓలతో బుధవారం సమీక్ష నిర్వహించారు . సమీక్ష ప్రారంభిస్తూ వ్యవసాయ శాఖ చేస్తున్న పథకాలపై ఆరా తీశారు . జిల్లా వ్యవసాయ అధికారి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 కు సంబంధించి వివరాలను కలెక్టర్ కు విన్నవించారు. జిల్లాలో దాదాపు 5 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా. కాగా వరి 318,000 ఎకరాల్లో, సోయా 84000 ఎకరాల్లో, పత్తి 34,000 ఎకరాల్లో , కంది 21 ఎకరాల్లో, మక్కా 50,000 ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా. వాటికి సంబంధించిన విత్తనాలు అలాగే ఎరువులు పురుగుమందులు లభ్యత మరియు అవసరం అనే విషయాలపై కలెక్టర్ కు విన్నవించారు . రివ్యూ ప్రారంభిస్తూ విత్తనాలు అలాగే ఎరువులు సరిపడ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు . అలాగే నకిలీ విత్తనాలు జిల్లాలో ఉండకుండా చూడాలని ,పోలీస్ శాఖ మరియు వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్కోర్స్ టీమ్స్ ప్రతిరోజు తనిఖీలు చేసి ఈ సీజన్లో ప్రత్యేకంగా పత్తి ఎక్కువగా సాగు చేసే బిచ్కుంద డివిజన్లో ఎక్కువ తనిఖీలు చేపట్టి సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. జిల్లాను నకిలీ విత్తనరహిత జిల్లాగా ఉంచాలని నిర్దేశించారు . రైతు బీమా గురించి కూడా రివ్యూ చేస్తూ రైతు బీమా పూర్ పెర్ఫార్మెన్స్ ఉన్న మండలాలు పెద్ద కొడప్గల్ డెత్ రికార్డింగ్ చేయదానికినిఎక్కువ రోజులు ,డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయదానికి ఎక్కువ రోజులు అవడం వల్ల సంబంధిత డీటెయిల్స్ అడిగి పెర్ఫార్మన్స్ సరిగా లేకపోతే చర్యలు తీసుకోవాలని సూచించారు . మార్చి నుంచి ఇప్పటివరకు జరిగిన అధికవర్షాలు వడగళ్ల వనాల వలన పంట నష్టం వివరాలు కూడా అడిగి తెలుసుకోన్నారు . జిల్లాలో 193 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలియజేయగా అవి వాటి వివరాలు వచ్చిన వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు . వ్యవసాయ శాఖ సమీక్ష ముగిసిన వెంటనే హార్టికల్చర్ కి సంబంధించి సమీక్ష ప్రారంభించారు . ఈ సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలని టార్గెట్ ని మండలాల వారీగా విభజించి వ్యవసాయాధికారి, హార్టికల్చర్ అధికారి అలాగే హిందూస్థాని లివర్ కంపెనీ అధికారి ముగ్గురు సమన్వయంతో ఆ టార్గెట్ ని ఎచీవ్ కావాలని అన్నారు . ఆయిల్ పామ్ మొక్కలు 3000 ఎకరాల్లో నాటే విధంగా చర్యలు తీసుకోవాలని దానిపై దిన నివేదికలు సమర్పించాలని ఆర్టికల్చర్ అధికారి ని ఆదేశించారు . తర్వాత డిఆర్డిఓ ద్వారా ఆర్టికల్చర్ మరియు ఎన్ఆర్ఈజీ అనుసంధానమైన పండ్ల తోటల పెంపకానికి ఉన్న పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఇవన్నీ కూడా ఏపీఓ , అగ్రికల్చర్ , ఆర్టికల్చర్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు . ఫామ్ పాండ్స్ మరియు బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ గురించి కూడా అగ్రికల్చర్ ఆఫీసర్స్.ఎ పి వో లు సమన్వయంతో రైతుల ఐడెంటిఫికేషన్ చేసి పని ప్రారంభించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , జిల్లా వ్యవసాయ అధికారి , డిఆర్డిఓ ,హార్టికల్చర్ అధికారి , వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు , హార్టికల్చర్ అధికారులు , ఏపీవోలు , హిందుస్థాన్ లివర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు .

## ఎంపీ వద్దిరాజు ప్రకటన



హైదరాబాద్ (లోకల్ గైడ్) మే 21: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక 10ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు మహానేత, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తీవ్ర బాధాకరమని ప్రజలు అంటున్నరు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకం ఇది ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు, మొత్తం 3బ్యారేజీలు,15 రిజర్వాయర్లు,9 సబ్ స్టేషన్లు,21పంప్ హౌస్ లు,203కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్,530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్,240టీఏంసీల నీళ్ల వినియోగం. మేడిగడ్డ మొత్తం 85పియర్స్ లో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్టు కాదు రాజకీయ దురుద్దేశంతో,కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగింది తెలంగాణలోని బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారు. ఇది కాంగ్రెస్ "డైవర్షన్ పాలిటిక్స్"లో భాగమే తప్ప మరొకటి కాదు అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా,అబద్ధాలు ఆడినా, దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది,చేస్తున్నది ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక,వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ నోటీసులు ఇచ్చారు. ఈవిధంగా ఎన్ని నోటీసులు ఇచ్చినా,కేసులు బనాయించినా,వేధింపులకు దిగినా,కుట్రలు చేసినా బీఆర్ ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుంది

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిడ్జిల్ మే 21:(లోకల్ గైడ్): మిడ్జిల్ మండలం సింగందొడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము నర్సింహులు కొన్ని రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బుధవారం కొమ్ము నర్సింహులు చిత్రపటానికి పులమాలలు వేసి పుష్పాంజలిఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ ఆంజనేయులు గౌడ్ శ్రీకాంత్ లతోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ నాభిశిల బొడ్రాయి కోట మైసమ్మ పండుగకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని ఆహ్వానించిన బోయిన్ పల్లి గ్రామస్తులు



మిడ్జిల్ మే 21:(లోకల్ గైడ్): మిడ్జిల్ మండలం బోయిన్ పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నాభిశిల బొడ్రాయి కోట మైసమ్మ పండుగ ఉత్సవాలకు బుధవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆహ్వానించారు ఈనెల 23 24 తేదీలలో పండుగలు ప్రారంభమవుతున్నాయని వారు తెలిపారు పండుగకు ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి ని హాజరు కావాలని కోరుతూ ఆహ్వానం పత్రికను మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి కి అందజేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ మాజీ ఎంపీపీ సుదర్శన్ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి భద్రయ్య మాజీ మూఢ డైరెక్టర్ శ్రీకాంత్ జైపాల్ రెడ్డి మల్లేష్ ప్రేమ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# తోపుడు బండ్ల సంఘం కోట మశమ్మ పండుగకు ఆర్థిక సహకారం

**లోకకళ్యాణం కోసం గ్రామదేవతలను ఆరాధించాలి**

**-మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఆధ్వర్యంలో,**



వనపర్తి లోకల్ గైడ్, : వనపర్తి పట్టణ తోపుడు బండ్ల సంఘం ఆదివారం చేయబోయే కోట మశమ్మ పండుగకు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా రావుల ఫోన్ ద్వారా కార్మికులతో మాట్లాడుతూ పట్టణంలోని కార్మిక సంఘాల తమకు అండగా నిలిచారని వారికి ఎల్లవేళల అండ దండగా బి.ఆర్.ఎస్ ఉంటుందని అన్నారు. పండుగలు సోదరభావంతో ఐకమత్యంతో జరుపుకోవాలని కోరారు. రావుల చంద్రశేఖరరెడ్డి ఆర్థిక సహకారం 10వేలు మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్ ఉంగ్లం.తిరుమల్ కార్మికులకు అందజేశారు.అధ్యక్షులు రాములు,నాగేష్,మల్లేష్ కార్మికులు రావుల చంద్రశేఖరరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారి పుట్టిన రోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




వనపర్తి లోకల్ గైడ్, : ఆత్మకూరు తిరుమల గార్డెన్స్ లో జరిగిన వనపర్తి మండలం,కడుకుంట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్,సీనియర్ నాయకుడు అడ్వకేట్ శివన్న మనుమడు,హవిష్ మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరైన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# వివాహాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిడ్జిల్ మే 21:(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల పరిధిలోని దోనూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శివకుమార్ వివాహానికి బుధవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు అనంతరం చిలువేరు గ్రామానికి చెందిన శ్రీశైలం వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్ మాజీ ఎంపీపీ సుదర్శన్ శ్రీనివాస్ గౌడ్ బాలు లతోపాటు వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు పుస్తెల తాడు కాదు పుస్తకాలు తోడునివ్వండి

**-బాల్య వివాహల నిర్మూలన అవగాహన పోస్టర్ ఆవిష్కరుంచిన,**

**భావి సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు**

**చెడుగా ప్రవర్తించే వారిపై నిఘా విభాగం దృష్టి సారిస్తుంది.**

**-పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కారం నేర్పించాలి,**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**




వనపర్తి లోకల్ గైడ్, : భావి సమాజ నిర్మాతలు నేటి ఉపాధ్యాయులని ఉపాధ్యాయులలో అనంతమైన శక్తి దాగి ఉంది విద్యార్థులకు బోధించి శక్తివంతులుగా తీర్చిదిద్దాలని ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉర్దూ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా రెండవ రోజు బుధవారం ఏ హెచ్ టి యు,సఖి, భరోస వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు డ్రగ్స్, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, గురించి అవగాహన కల్పించి విద్యార్థులకు బోధించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తరగతి గదిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులను తయారు చేసే నిర్మాతలు గురువులని పేర్కొన్నారు. సమాజంలో విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని , వారికి స్పష్టమైన దిశ, దశను నిర్దేశించి వారిని ఉన్నత లక్ష్యాల వైపు తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులపై ఉందని తెలియజేశారు.ఒకనాటి పిల్లల బాల్యం నేటి పిల్లల బాల్యంలో చాలా వ్యత్యాసం ఉందని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రధానంగా క్రమశిక్షణతో పాటు సంస్కారాన్ని నేర్పాలని కోరారు. తల్లిదండ్రులు గురువులు తోటి సమాజాన్ని గౌరవించే విధానం చిన్నప్పటి నుంచే పిల్లల్లో అలవడాలని అన్నారు. అంతేకాక బాల్య వివాహాలు, నిరక్షరాస్యత డ్రగ్స్ , సైబర్ నేరాలు, చెడువ్యసనాలపై తల్లిదండ్రుల సమావేశం రోజున పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తే షి టీం నిఘా వ్యవస్థ ఎప్పుడూ గమనిస్తూ ఉంటుందని, ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసే విషయాలను తెలియజెప్పాలని ఎస్పీ వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థుల గుండెల్లో ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అందుకు ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాలో విద్యని బలోపేతం చేసి పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యని పెంచి నాణ్యమైన విద్యను అందించి రాష్ట్ర స్థాయి ఫలితాలలో ఉత్తమ స్థానాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్, శ్రీనివాసులు, ఐ. సుదర్శన్ రావు, మల్లేశ్, మరియు సెంటర్ ఇంచార్జి శ్రీమతి జ్యోతి శిక్షణ కోర్స్ డైరెక్టర్ లు జ్యోతి, ఆనంద్ ఉమా దేవి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు,చెన్నమ్మ తామస్, సఖీ సెంటర్ అడ్మినిస్టేటర్. కవిత, సెక్టోరియల్ అధికారులు, యుగంధర్, శేఖర్, డి ఎస్ ఒ శ్రీనివాసులు, ఏ హెచ్ టి యు ఎస్సై, అంజద్, భరోస సెంటర్ సిబ్బంది, తదితరులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణలో ఆలస్యం చేయరాదు - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



గద్వాల, లోకల్ గైడ్ : వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల మండలం లత్తిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా నాణ్యత పరీక్ష, సదుపాయాలు, తూకం తరువాత రసీదు అందజేత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వర్షంలో ధాన్యం తడవకుండా అవసరమైన తాడిపత్రి, గొనే సంచులు తదితర సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, పూర్తిగా పారదర్శకంగా, నిర్దిష్టమైన మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు వేగవంతంగా చేపట్టి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు ధాన్యం తూగిన వెంటనే బిల్ జారీ చేసి సకాలంలో డబ్బులు అందే విధంగా చూడాలని తెలిపారు. అనంతరం ముల్కలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ, సిబ్బంది హాజరు నమోదు, గ్రామస్తులకు అందజేస్తున్న సేవల విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పౌర సేవల సరళీకరణ, కార్యాలయ ప్రామాణికత పెంపు, ప్రజల నమ్మకాన్ని పొందే విధంగా విధుల నిర్వహణపై కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు అందించే సేవలలో మెరుగుదల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.**




వనపర్తి **(లోకల్ గైడ్ ) :** బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్గల్, కొత్తకోట, పెబ్బేరు రోడ్డు విస్తరణ పై అటవీ శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. నోటీస్ లు జారీ చేసిన వారికి ఖాళీ చేసేందుకు కొంత సమయం ఇచ్చి భవనాల కూల్చివేతలు ప్రారంభించాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అటవీ శాఖకు సంబంధించిన పెబ్బేరు రోడ్డు, ఈకో పార్కు, ఔటర్ రింగ్ రోడ్డు, స్పోర్ట్స్ స్కూల్ కు సంబంధించిన అటవీ భూముల విషయంలో అటవీ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో డి.ఎఫ్ ఒ ప్రసాద్ రెడ్డి, ఆర్.ఎఫ్.ఒ అరవింద్ రెడ్డి,ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవ మరువలేనివి



మల్కాజిగిరి, లోకల్ గైడ్: మే 21, దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవ మరువలేమని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు బుధవారం బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ లో నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారు రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ...దివంగత రాజీవ్ గాంధీ ప్రధానిగా పని చేసిన సమ యంలో పేద, మధ్య తరగతి ప్రజల కోసం అనేక సంస్కర ణలు తీసుకుని వచ్చి, వాటిని విజయవంతంగా అమలు చేసి దేశ ప్రజల మన్ననలు పొందిన నాయకుడని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 967నుంచి1979, ఇది సంవత్సరం తప్పు పడ్డది కిందిది, వార్తలు సెట్ చేయగలరు

1765 నుంచి 1795

**100 కార్ల కాన్వాయ్‌తో సరస్వతి పుష్కరలకు వెళ్లిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**




మిడ్జిల్ మే 21:(లోకల్ గైడ్): జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సరస్వతీ పుష్కరాల సందర్భంగా బుధవారం జడ్చర్ల నియోజకవర్గం లో ని జడ్చర్ల, మిడ్జిల్ ,ఊరుకొండ, నవాబుపేట, రాజాపూర్, బాలానగర్ మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 100 కార్ల భారీ కాన్వాయ్ తో కాళేశ్వరం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి అక్కడ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఆయనతో భారీ ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు త్రివేణి సంగమం లో పుష్కర స్నానాలు ఆచరించారు. అనంతరం స్థానిక దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటుచేసిన రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ



లోకల్ గైడ్ మంచిర్యాల ప్రతినిధి. : కాసిపేట మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి,మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ కాసిపేట మండలంలోని మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతు ఆయన దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శకుడు అని,నిరు పేదలకు అండగా నిలిచిన మహనీయుడు అని అన్నారు.ఐటి రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని,ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

**సెట్విన్ కో-ఆర్డినేటర్ ఎం. సరిత**



నల్లగొండ జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్) : స్వయం ఉపాధి కోర్సులను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని నల్లగొండ సెట్విన్ శిక్షణ సంస్థ కో ఆర్డినేటర్ ఎం.సరిత అన్నారు. నలగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో యువతి,యువకులు, నిరు ద్యోగులు,విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇచ్చిన మొదటి బ్యాచ్ కు బుధవారం శిక్షణ కేంద్రంలో పరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్, డిటిపి, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, మొబైల్ రిపేరింగ్,అదేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ టైల్స్ డిజైనింగ్, కుట్టు మిషన్ తదితర కోర్సులలోలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.నిరుద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు స్వయం ఉపాధి కోర్సులను సద్యోగం చేసుకోవాలని సూచించారు.వివిధ ఉపాధి కోర్సులకు సంబంధించి నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ,విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ,విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని, అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాల కోసం 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## 100 వాహనాలతో పైగా భారీ కాన్వాయిగా సరస్వతి పుష్కరాలకు చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



మిడ్జిల్ మే 21:(లోకల్ గైడ్): కాలేశ్వర ముక్తేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని బుధవారం అనిరుధ్ రెడ్డి కాళేశ్వరం చేరుకున్నరు ఈ సందర్భంగా త్రివేణి సంగమంలో స్నానం ఆచరించారు.సరస్వతీ పుష్కరాలలో సామాన్యమైన ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో పాటుగా జడ్చర్ల నియోజకవర్గం నుంచి వందలాది మంది కాంగ్రెస్ నేతలు మీడియా మిత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

-రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై అందరం కృషి చేద్దాం,





వనపర్తి **(లోకల్ గైడ్ ) :** దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేద్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో గల ఆయన రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం ప్రాణాలర్పించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు పీసీసీ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి జిల్లా దిశా కమిటీ నెంబర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్స్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోషల్ మీడియా కన్వీనర్ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ నాయకులు ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌లో నివాళుల హోరు... ఘనంగా రాజీవ్ వర్ధంతి.

ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు,పండ్ల పంపిణీ



షాద్ నగర్, లోకల్ గైడ్: - మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని షాద్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. బుధవారం టౌన్‌లోని ఫరూక్‌నగర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ....రాజీవ్ గాంధీ దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించాలని స్వప్నం చూశారు. కంప్యూటర్లను, సమాచార సాంకేతికతను ప్రభుత్వానికి పరిచయం చేయడం ద్వారా భారత దేశాన్ని డిజిటల్ యుగానికి తీసుకొచ్చారు.పట్టణాల్లో అభివృద్ధి కాక, గ్రామాలలో ప్రజల చేతకే అధికారాన్ని ఇచ్చేలా పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ హోదా కల్పించే మార్గాన్ని రాజీవ్ గాంధీ సిద్ధం చేశారు. ఇది భారత గ్రామ పాలనలో ఓ విప్లవాత్మక మార్పు తీసుకొచ్చారు.రాజీవ్ గాంధీ, ప్రతి గ్రామానికీ టెలిఫోన్ కనెక్టివిటీ కల్పించే దిశగా అడుగులు వేశారు. ఇది దేశంలో సమాచార విప్లవానికి అంకురార్పణ అయ్యింది.రాజీవ్ గాంధీ గారి దూరదృష్టి కారణంగా నేడు భారత్ టెక్నాలజీ, విద్య, గ్రామీణాభివృద్ధి, యువశక్తి రంగాల్లో గణనీయ పురోగతి సాధిస్తోంది.ఒక సాధారణ వ్యక్తిగా జీవించాలనుకున్న ఆయన, దేశం పిలిచినప్పుడు నాయకుడిగా ఎదిగారు. నేటి భారత అభివృద్ధికి ఆయన మార్గదర్శకంగా నిలిచారనీ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ హిందూ రాష్ట్ర సభ వనపర్తి జిల్లా అధ్యక్షులు గా కాటమోని కృష్ణగౌడ్

-హిందూ రాష్ట్ర సభ జాతీయ అధ్యక్షులు సొపర్ణిక వాజేంద్రపురి,

రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు నారాయణ దాస్ జ్యోతి రమణ,

హిందూ రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చు రాము ఆధ్వర్యంలో











వనపర్తి లోకల్ గైడ్, : బుధవారం హిందూ రాష్ట్ర సభ జాతీయ అధ్యక్షులు సొపర్ణిక వాజేంద్రపురి హిందూ రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు నారాయణ దాస్ జ్యోతి రమణ హిందూ రాష్ట్ర సభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చు రాము తెలంగాణ హిందూ రాష్ట్ర సభ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా కాటమోని కృష్ణగౌడ్ ని నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ హిందూ రాష్ట్ర సభ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు హిందూ రాష్ట్ర జాతీయ అధ్యక్షులు సొపర్ణిక వాజేంద్రపురి కి హిందూ రాష్ట్ర సభ తెలంగాణ అధ్యక్షురాలు నారాయణ జ్యోతి రమణ కి హిందూ రాష్ట్ర సభ తెలంగాణ ప్రధాన కార్యదర్శి బచ్చు రాము కి ధన్యవాదములు తెలుపుతూ తనపై నమ్మకం ఉంచి మంచి బాధ్యతను అప్ప జెప్పినందుకు నమ్మ కమును వమ్ము చేయ కుండా పనిచేస్తానని తెలియజేశారు.

# ఇందిరమ్మ పథకంతో పల్లెల్లో కొత్త వెలుగు

### ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



లోకల్ గైడ్ ,షాద్‌నగర్, పేదల కలలకు రూపం ఇచ్చేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందడుగు వేశారు. బుధవారం నగరంలోని 1,10,11,13,14,15వ వార్డుల్లో ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మళ్లీ ఇంట కలను తీరుస్తుందనే ఆశతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెలిసింది.పట్టణంలోని పదవ వార్డులో మాజీ కౌన్సిలర్ శ్రావణి, మైనార్టీ నేత జమ్రుత్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాగత కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోత, టపాసుల శబ్దంతో ఎమ్మెల్యే శంకర్‌కు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులతో నుదుటి తిలకాలతో పూల వర్షం కురిపించారు. ప్రతి ఇంటికీ పునాది వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందిరమ్మ గృహ పథకం కింద దశలవారీగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నాం. మొదటి దశలో పునాదులకు రూ.1 లక్ష, తరువాతి దశలైన గోడలు, స్లాబ్ నిర్మాణానికి వరుసగా రూ.1.25 లక్షలు, రూ.1.75 లక్షలు, పూర్తయిన ఇంటికి రూ.1 లక్ష చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తామని తెలిపారు.ఇంటిలేని పేదవాడు రాష్ట్రంలో ఉండకూడదు అన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. అది నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది అన్నారు. ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు స్పందిస్తూ...ఇంతవరకు ఎన్నో వాగ్దానాలు విన్నాం గానీ, ఎమ్మెల్యే శంకర్ మాత్రం మాట నిలబెట్టుకున్నారు. అని ఓ లబ్ధిదారి మహిళ చెప్పింది. ఇల్లు ఇవ్వడమే కాదు, ప్రతి ఇంటికీ వచ్చి పూజలు చేసిన ఎమ్మెల్యే కు మా కృతజ్ఞతలు, అంటూ మరొక మహిళ హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ శ్రావణి, నేతలు అగ్గనూర్ బస్వం, తిరుపతి రెడ్డి, జమ్రుత్ ఖాన్, ప్రవీణ్, మురళీమోహన్, ఇబ్రహీం, ఖదీర్, లడ్డు, సాయి వంశీ, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సమీకృత వ్యవసాయం వైపు మళ్ళాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : రైతులు సమగ్ర సమీకృత వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో మహిళా రైతు అర్షియా బేగం నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ క్షేత్రంలో ఐకెపి, నరేగా నిధులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కొరమీను చేపల కుంటను, అలాగే చేపల ఆహారంగా ఉపయోగించే అజోల్ల పాండ్, పశువుల పాకలు, కూరగాయల తోటలను కలెక్టర్ పరిశీలించారు. చిన్న స్థలంలో చేపల పెంపకం ద్వారా ఎక్కువ లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో సంవత్సరానికి నాలుగు లక్షల వరకు ఆదాయం రావచ్చన్నారు. అజోల్ల, సేంద్రీయ విధానాలతో చేపల పెంపకం, కూరగాయల సాగు చేస్తున్న రైతును కలెక్టర్ అభినందించారు. ఆసక్తి ఉన్న ఇతర రైతులు కూడా ఈ క్షేత్రాన్ని సందర్శించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎక్కువ మంది రైతులు ఈ విధానాలను అనుసరించాలన్నారు. స్వయం సహాయ సంఘాలు కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పోర్టేబుల్ భూసార పరీక్ష యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ యంత్రాల ద్వారా భూసార పరీక్షలు త్వరగా, తక్కువ ఖర్చుతో పూర్తవుతాయని తెలిపారు. ఈ క్షేత్ర సందర్శనలో ఆర్డీవో కోమల్‌రెడ్డి, డీఆర్‌డీవో విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శివకుమార్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం.!

- బస్సు కోసం రోడ్డుపైన భారీ వర్షంలో పరిగెత్తుతున్న ప్రయాణికులు.

- చౌరస్తా దగ్గర ప్రయాణికులు ఉన్న బస్సు ఆపని వైనం.- తృటిలో తప్పిన పెను ప్రమాదం.




లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ చౌరస్తా దగ్గర ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. బుధవారం తాండూర్ డిపో నుండి జహీరాబాద్ వెళ్లే బస్సు సుమారు సాయంత్రం 5:18 నిమిషాలకు,డిపో నుండి బయలుదేరి.. చౌరస్తా దగ్గర ఆపాల్సి ఉంటుంది. తాండూర్ చౌరస్తా దగ్గర జహీరాబాద్ వెళ్లే ప్రయాణికులు భారీ వర్షంలో తడుస్తూ.. అనేకమంది ప్రయాణికులు బస్సు కోసం చౌరస్తాలో నిలబడ్డారు.అదే క్రమంలో జహీరాబాద్ వెళ్లే బస్సు చౌరస్తా దగ్గరకు వచ్చి, కనీసం ప్రయాణికులు ఉన్నారు అని కూడా చూడకుండా, అలాగే వెళ్లిపోవడం జరిగిందని జహీరాబాద్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ప్రయాణికులను పట్టించుకోకుండా,యదేచ్ఛగా, నిర్లక్ష్యంగా బస్సును ఆపకుండా డ్రైవర్ తీసుకెళ్లరు అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు.బస్సు ఆపండి అని బస్సు ముందుకు వెళ్లి చేయి చూపించిన కనీసం ప్రయాణికులను పట్టించుకోకుండా... భారీ వర్షంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో బస్సు కోసం ప్రయాణికులు భారీ వర్షంలో బస్సు వెంబడి పరిగెత్తారు.అయినప్పటికీ ప్రయాణికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా బస్సును ముందుకు డ్రైవర్ తీసుకెళ్లడం జరిగింది అని జహీరాబాద్ వెళ్లే ప్రయాణి కులు వాపోయారు. ప్రయాణికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, జహీరాబాద్ వెళ్లే బస్సు డ్రైవర్ పైన సంబంధిత ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే సహకారంతో రోడ్ల అభివృద్ధి.

-జనగాం గ్రామంలోని బీరప్ప ఆలయానికి సీసీ రోడ్డు.

-రూ.8 లక్షల ఎస్డిఎఫ్ నిధుల ద్వారా నిర్మాణపు పనులు.

లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో పెద్దేముల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రోడ్ల అభివృద్ధి నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారసింగ్, కొట్పల్లి ఏఎంసి వైస్ చైర్మన్ ఎస్ నారాయణరెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని జనగాం గ్రామంలోని బీరప్ప ఆలయా ప్రాంగణంలో, రూ.8 లక్షల ఎస్డిఎఫ్ నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులను.. ధారాసింగ్, నారాయణ రెడ్డి,ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ...ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం మరువలేనిది అని అన్నారు.అడిగిన వెంటనే ఆలయానికి భారీగా నిధులు మంజూరు చేశారు.అని వివరించారు.దీంతో జనగాం గ్రామస్తులు సంతోషం వ్యక్తం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.గ్రామాలే కాక తాండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మత్యకార సొసైటీ డైరక్టర్ నర్సింలు,శివకుమార్, పెంటప్ప,లక్ష్మప్ప పెద్ద నర్సప్ప, అనంతయ్య, శ్రీను, సంజీవ్, దస్తప్ప, వెంకటప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

Notice is hereby given that,
UMABAI NARASING KARAMAKURE, W/O, NARSING BALAKAKISAN,
Resident of H No: 7-2-103, Subash Nagar Mandal &
District: Rajana Sircilla, Telangana, Has legally changed her name
TO: KARAMPURI UMABAI, W/O, KARAMPURI NARSING.
Aadhar No: 345955629433.
Policy NO: 02162206.
Residing at The Same Address, Henceforth, She Shall be known
As: KARAMPURI UMABAI, W/O, KARAMPURI NARSING.
For All Official And Leagal purposes.

**ANY OBJECTION**
**9866190864**



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

## సంపాదకీయం

# 'అఖిలపక్షం వేళ' అనైక్యత!

## (విశ్లేషణ)

దేశం కోసం సమష్టిగా కదలాల్సిన సందర్భాల్లో సైతం కలవలేనంతగా అధికార విపక్షాలు ఎడ మొహం పెడమొహంగా మారాయి. పెహల్‌గామ్‌లో గత నెల 22న ఉగ్రవాదులు సాగించిన మారణ కాండ మొదలు మన ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, ఈ నెల 10న కాల్పుల విరమణ, పాకిస్తాన్ దురాలోచనలూ వగైరా ప్రపంచానికి తెలియజెప్పేందుకు అధికార, విపక్ష ఎంపీలతో ఏర్పాటు చేసిన ఏడు అఖిలపక్ష బృందాల కూర్పు ప్రక్రియ వివాదాస్పదంగా మారటం దీన్ని చాటుతోంది. మన దేశంనుంచి సమష్టి స్వరం వినబడితే దాని ప్రభావం వేరుగా వుంటుంది. పాకిస్తాన్ సైతం ఇదే తరహాలో అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపటానికి సన్నాహాలు చేసుకుంటున్నది. కనీసం ఇందుకోసమైనా విభేదాలు పక్కనబెట్టి ఒక్కటై నిలబడదామన్న స్పృహ అటూ ఇటూ కరువవుతోంది. ఏ దేశంలోనూ ఇలా వుండదు. అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రం (డబ్ల్యూటీసీ)పై ఉగ్రదాడి మొదలు ఇందుకు ఎన్నయినా ఉదాహరణలివ్వొచ్చు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరుతో అమెరికా అఫ్గాన్‌ను వల్లకాడు చేసింది. చివరకు ఒరిగిందేమీ లేదు. అఫ్గాన్‌నుంచి అవమానకరంగా నిష్క్రమించాల్సి వచ్చింది. అయినా అక్కడి విపక్షం మౌనంగా ఉండిపోయింది. కానీ ఇక్కడలా కాదు. యూపీఏ హయాంలో ముంబైపై ఉగ్రదాడి, దానికి వెనకాముందూ జరిగిన అనేకానేక ఉదంతాల్లో మన దేశంలో అధికార పక్షంపై విపక్షం విరుచుకుపడటం, యక్షప్రశ్నలు వేసి ఇరుకున పడేసే ప్రయత్నం చేయటం రివాజుగా మారింది. యూపీఏ హయాంలో బీజేపీ విపక్షంలోవుండి ఏం చేసేదో, ఇప్పుడు కాంగ్రెస్ సైతం ఆ పనే చేస్తోంది. పుల్వామా ఉగ్రదాడి సమయంలో మరీ దారుణం. జవాన్ల త్యాగాలూ, వారు దెబ్బకు దెబ్బ తీసిన వైనమూ 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో చర్చనీయాంశంగా మారటం ఆశ్చర్యపరిచింది. ఈ ఉదంతాలను బీజేపీ తనకను కూలంగా మలుచుకునే ప్రయత్నం చేయగా, ప్రభుత్వ వైఫల్యంపై విపక్షం చాటింపు వేసింది. అయితే మన దేశంలోనూ ఒకప్పుడు అధికార, విపక్షాలు కలిసికట్టుగా పనిచేసిన ఉదంతాలు లేకపోలేదు. ఇందుకోసం ఎన్నడో 1971 నాటి భారత్-పాక్ యుద్ధం వరకూ పోనవసరం లేదు. 1994లో కశ్మీర్‌పై భారత్ వైఖరిని వివరించటానికి నాటి ప్రధాని పీవీ నరసింహారావు రూపొందించిన అఖిలపక్ష బృందానికి నేతృత్వం వహించింది అప్పటి విపక్ష నేత అటల్ బిహారీ వాజపేయి! పాతికేళ్ల క్రితం కార్గిల్ యుద్ధ సమయంలో నాటి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమూ, కాంగ్రెస్‌తోసహా విపక్షాలూ దేశభద్రత కోసం కలిసికట్టుగా పనిచేశాయి. కానీ ఇప్పుడెందుకు పరస్పరం తప్పులు వెదుక్కొనే తాపత్రయాన్ని ప్రదర్శిస్తున్నట్టు? దేశంలో తక్షణం వచ్చే ఎన్నికలేమీ లేవు. అయినా పెహల్‌గామ్‌ను రాజకీయంగా వినియోగించుకోవటానికి అటూ ఇటూ పోటీపడుతున్నారు. త్రివిధ దళాల అధికార ప్రతినిధులు చెప్పేవరకూ ఆగకుండా ఇష్టానుసారం ఉన్నవీ లేనివీ ప్రచారం చేసి, విపక్షాలను పాకిస్తాన్ అనుకూలురుగా, దేశద్రోహులుగా చూపటానికి బీజేపీ శ్రేణులూ, సాను భూతిపరులూ చేయని ప్రయత్నం లేదు.తొలి ప్రధాని నెహ్రూ ఉదారంగా పాకిస్తాన్‌కు నదీజలాలు, భారీయెత్తున సొమ్ము కట్టబెట్టారని బీజేపీ నేతలు ఇంకా ఆరోపణలు గుప్పిస్తూనే వున్నారు. ఒకపక్క అఖిలపక్షాన్ని పంపుతూ మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? వీటిని ఎలా ఎదుర్కొనాలో తెలియక ఇష్టానుసారం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చులకనవుతున్నారు. యుద్ధ విమానాలు ఎన్ని కూలాయి... మనవైపు జరిగిన నష్టమెంత అంటూ రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఇవి అడగకూడని ప్రశ్నలేమీ కాదు... కానీ అందుకు తగిన వేదికను ఎంచుకోవాలని కూడా ఆయనకు తోచదు.ఇంతకూ అఖిలపక్ష బృందాల కూర్పుపై ఇంత వివాదం ఎందుకొచ్చినట్టు? విపక్షాలను విశ్వా సంలోకి తీసుకుని, వారు పంపిన పేర్లనుంచి ఎంపికచేసే కనీస మర్యాద అధికార పక్షం పాటించివుంటే సమస్య తలెత్తేది కాదు. విపక్షానికి ఆలోచించే శక్తిసామర్థ్యాలు లేవన్నట్టు సర్కారు ప్రవర్తించింది. కాంగ్రెస్ పార్టీ నలుగురు సభ్యుల పేర్లు పంపితే వారిలో ఒక్కరినే ఎంపిక చేసింది.పోనీ సర్కారు ఎంచుకున్నది కూడా సమర్థుల్నే కదా అనే సర్దుబాటు ధోరణి కాంగ్రెస్‌కు లేదు. అసలు ఆ పార్టీ నుంచి వెళ్లిన జాబితాలో సల్మాన్ ఖుర్షీద్, శశిథరూర్, మనీష్ తివారీ తదితరుల పేర్లు ఎందుకు లేకుండా పోయినట్టు? సీనియర్ నేత ఖుర్షీద్‌ను ఎంపిక చేసిన ప్రభుత్వం తీరా ఆయన సీనియారి టీని కాదని జేడీ(యూ) నేత సంజయ్ ఝూకు సారథ్య బాధ్యతలు ఎందుకిచ్చినట్టు? సమష్టి స్వరం వినబడాల్సిన ఈ సమయంలో ఇన్ని లుకలుకలుండటం మంచిదేనా? ఇంత రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ చివరకు ఈ వివాదాన్ని పొడిగించదల్చుకోలేదని చేతులెత్తేసింది.కానీ ఎప్పుడూ వీరంగం వేసే అలవాటున్న తృణమూల్ మాత్రం ప్రభుత్వం ఎంపిక చేసిన సభ్యుణ్ణి తప్పుకోమని చెప్పింది. దాంతో ప్రభుత్వం తగ్గి ఆ పార్టీ అధినేత మమతా బెనర్జీ సూచించిన నేతకు స్థానం కల్పించింది. అఖిలపక్షం పంపటంలోని ఉద్దేశమే సమష్టితత్వాన్ని, ఈ దేశ సంకల్పాన్ని, పాకిస్తాన్ కుయుక్తులను చాటడానికైనప్పుడు సభ్యుల ఎంపిక వివాదాస్పదం కాకుండా ప్రభుత్వం చూడాల్సింది. ఈమధ్య ఆపరేషన్ సిందూర్ మొదలుకొని పార్టీ వైఖరికి భిన్నంగా పలు ప్రకటనలిస్తూ సంచలనం సృష్టిస్తున్న శశిథరూర్‌ను కాంగ్రెస్ ఎంపిక చేయకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ ఆయన్ను ఏరికోరి ఎంపిక చేయటం కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టడానికేనన్న విషయంలో ఎవరికీ సందేహం అక్కర్లేదు. ఏదేమైనా ఇలాంటి సంక్షోభ సమయాల్లో అవసరమైన సంయమనం, హుందాతనం ఇరువైపులా కనబడకపోవటం దురదృష్టకరం.

# పాక్‌పై భారత్ దౌత్య యుద్ధం.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా

# 33 దేశాల్లో 59 మంది యంపి లు పర్యటన!




**(లోకల్ గైడ్):**

న్యూఢిల్లీ, మే 21: పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ పై దౌత్య యుద్ధానికి 59 మంది భారత ఎంపీలు రంగంలోకి దిగబోతున్నారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం సత్తాను ప్రపంచానికి చాటిన భారత్.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉగ్ర సంస్థలకు ఆశ్రయమిస్తున్న పాక్ తీరును అంతర్జాతీయ స్థాయిలో ఎండగట్టేందుకు ఏడు బృందాలతో కూడిన 59 ఎంపీలు 33 దేశాల్లో పర్యటింకానున్నారు. ఆపరేషన్ భారత్ ద్వారా ఉగ్రవాదం పై భారత విధానాన్ని.. ఉగ్రవాదంపై పోరాటానికి ప్రపంచ దేశాలు ఏకతాటి పైకి రావాలన్న సందేశంతో పాకిస్తాన్ పై దౌత్య పోరాటాన్ని ఉధృతం చేయనుంది భారత్.పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది కేంద్రం... ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝూ(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ -ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసేన) నేతల నేతృత్వంలో ఒక్కో బృందంలో 8- 9 మంది ఎంపీలు మొత్తంగా 59 మంది ఎంపీలు 33 దేశాల్లో పర్యటించనున్నారు.7 అఖిలపక్ష ఎంపీల బృందాలు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి భారత్ వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు ఏంటి..? పాక్ బెదిరింపులకు దీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్ను ఎలా చేపట్టిందనేది ప్రపంచదేశాల ప్రతినిధులకు భారత ఎంపీల ప్రతినిధి బృందం వివరించనుంది. భవిష్యత్తులో భారత్ పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలను వివరించనున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని తెలపనున్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ.. ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును సైతం భారత ఎంపీలు విదేశీ నేతలకు వివరించనున్నారు. ఇందుకోసం విదేశాలకు వెళ్లే ఎంపీల బృందాలకు సమగ్ర సమాచారాన్ని విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ వివరించనున్నారు..పార్లమెంట్ హౌస్‌లో రెండు దశల్లో ఎంపీల బృందాలకు పాకిస్తాన్ ఉగ్రవాద వివరాలు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలపనున్నారు..మే 20న సంజయ్ ఝా, కనిమొళి, శ్రీకాంత్ షిండే నేతృత్వంలోని ప్రతినిధి బృందానికి వివరాలు తెలిపింది. విదేశాంగశాఖ.. అనంతరం ఈ మూడు బృందాలు మే 21 %-% 23 మధ్య విదేశీ పర్యటనకు వెళతాయి. మే 23న మిగిలిన నాలుగు ప్రతినిధి బృందాల (శశి థరూర్, రవిశంకర్ ప్రసాద్, సుప్రియా సూలే, బైజయంత్ పాండా) సభ్యులకు సమాచారం ఇస్తారు విదేశాంగ కార్యదర్శి ఉగ్రవాద దాడులలో పాకిస్తాన్ ప్రమేయం గురించి ఆధారాలు, సమాచారం ఎంపీ ప్రతినిధి బృందాలకు విదేశాంగ కార్యదర్శి అందిస్తారు. అనంతరం మే 23 %-% 25 మధ్య విదేశీ పర్యటనకు వెళతాయి మిగిలిన నాలుగు బృందాలు..సుమారు 10 రోజులపాటు విదేశాల్లో పర్యటించి జూన్ మొదటి వారానికి తిరిగి భారత్ తిరిగిరానున్నారు . 33 దేశాల రాజధానులకు వెళ్లే ఏడు గ్రూపుల్లో 59 మంది ఎంపీలు ఉండగా మొత్తం 20 మంది బిజెపి ఎంపీలకు ఇందులో స్థానం దక్కింది..కేవలం ముగ్గురు కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీలను మాత్రమే కేంద్రం ఎంపిక చేసింది. ప్రస్తుతం ఏ సభలోనూ సభ్యత్వం లేని రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాంనబీ ఆజాద్, మాజీ కేంద్రమంత్రి ఎం.జె. అక్బర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మానఖుర్షీద్, మాజీ ఎంపీ ఎస్ఎస్ ఆహ్లూవాలియాలకూ స్థానం కల్పించింది%ూ%కేంద్రం..విదేశాలకు వెళ్లే అఖిలపక్ష బృందంలో బిఆర్ఎస్, జనసేన ,వైసిపి సభ్యులకు స్థానం దక్కలేదు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో భారతదేశ విధానాన్ని,చర్యలను వివిధ దేశాలకు తెలియపరచనున్న అఖిలపక్ష ప్రతినిధులు ఉగ్రవాదంపై భారత్ జీరో టోలరెన్స్ అనే బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాల దృష్టికి తీసుకెళ్లనున్నారు. శశి థరూర్ నేతృత్వం లో 9 మంది సభ్యుల బృందం యుఎస్ఏ, పనామా, గుయానా, బ్రెజిల్, కొలంబియాలో పర్యటించనున్నారు. రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో 8 మంది సభ్యుల బృందం యుకె, ఫ్రాన్స్, జర్మనీ, యూరోపియన్ యూనియన్, ఇటలీ, డెన్మార్క్ పర్యటించనున్నారు. సంజయ్ కుమార్ ఝూ నేతృత్వంలో 8 మంది సభ్యుల బృందం ఇండోనేషియా, మలేషియా, కొరియా, జపాన్, సింగపూర్ లో పర్యటించనున్నారు. బైజయంత్ పాండా నేతృత్వంలో 8 మంది సభ్యుల బృందం సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియాలో పర్యటించనున్నారు. కనిమొళి కరుణానిధి నేతృత్వంలో 8 మంది సభ్యుల బృందం స్పెయిన్, గ్రీస్, స్లోవేనియా, లాట్వియా, రష్యాలో పర్యటించనున్నారు. సుప్రియా సూలే నేతృత్వంలో 9 మంది సభ్యుల బృందం ఈజిప్ట్, కతార్, ఇతియోపియా, సౌత్ ఆఫ్రికాలో పర్యటించనున్నారు. శ్రీకాంత్ ఏక్నాథ్ షిండే నేతృత్వంలో 8 మంది సభ్యుల బృందం యూఏఈ, లైబీరియా, కాంగో, సియర్రాలో పర్యటించనున్నారు. పాక్ పై భారత్ దౌత్య యుద్ధంలో భాగంగా ఏడు ఎంపీల అఖిలపక్ష బృందాలు ఉగ్రవాదానికి పాక్ అందిస్తున్న సాయం, ఆపరేషన్ సిందూర్ వివరాలు %ఖచీ% భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామి దేశాలకు ఏడుగురు ఎంపీల బృందాలు వివరిస్తాయి. ఆపరేషన్ సిందూర్ గురించి కేంద్రం ఏర్పాటుచేసిన ఏడు అఖిలపక్ష ఎంపీల బృందాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురికి అవకాశం లభించింది. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, జీహెచ్ఎం బాలయోగి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీలకు అఖిలపక్ష బృందంలో సభ్యులుగా స్థానం దక్కింది. యుకె, ఫ్రాన్స్, జర్మనీ, యూరోపియన్ యూనియన్, ఇటలీ, డెన్మార్క్ లో పర్యటించనున్న బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పర్యటిస్తారు. ఈజిప్ట్, కతార్, ఇతియోపియా, సౌత్ ఆఫ్రికాలో పర్యటించనున్న టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు పర్యటిస్తారు. యుఎస్ఏ, పనామా, గుయానా, బ్రెజిల్, కొలంబియా లో పర్యటించనున్న టీడీపీ ఎంపీ జీఎం హరీష్ బలయోగి పర్యటిస్తారు. సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియాలో పర్యటించనున్న ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పర్యటించనున్నారు.

### ఏ బృందం ఏయే దేశాలకంటే..

అమెరికాకు శశిథరూర్ నేతృత్వంలోని బృందం, తూర్పు ఐరోపా దేశాలకు బైజయంత్ పాండా బృందం, రష్యాకు కనిమొళి నేతృత్వంలోని బృందం, ఆగ్నేయాసియాకు సంజయ్ ఝా బృందం, మిడిల్ ఈస్ట్ దేశాలకు రవిశంకర్ ప్రసాద్ బృందం, పశ్చిమాసియా దేశాలకు సుప్రియా సూలే బృందం, ఆఫ్రికన్ దేశాలకు శ్రీకాంత్ షిండే బృందం, అంతర్జాతీయ సమాజం ముందు పాక్ నిజస్వరూపం, 33 దేశాల్లో పర్యటించనున్న భారత్ బృందాలు, ఏడుగురు ఎంపీల నేతృత్వంలో అఖిలపక్ష బృందాలు, దౌత్య యుద్ధంకోసం బయలుదేరిన మూడు బృందాలు, మూడు బృందాల ప్రతినిధులతో విక్రమ్ మిస్రీ భేటీ, తెలుగురాష్ట్రాలనుంచి కమిటీల్లో నలుగురికి చోటు ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ సైనిక చర్యతో పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది భారత్. తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. పాకిస్తాన్ ఎయిర్ బేస్ ధ్వంసం సహా కోలుకోలేని దెబ్బ కొట్టడంతో కాల్పుల విరమణ కు ముందుకొచ్చింది భారత్. మొదటి నుంచి భారత పోరు ఉగ్రవాదం పైనే కానీ పాకిస్తాన్ సైన్యం పైన పాకిస్తాన్ ప్రజల పైన కాదన్న భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది..అయినా సింధూ నది జలాల ఒప్పందం నిలిపివేత , ఆర్థిక వాణిజ్య ఆంక్షలు పాకిస్తాన్ పై భారత్ కొనసాగిస్తుంది..అందులో భాగంగా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఏ విధంగా ప్రోత్సహిస్తుందనేది తెలిపేందుకు దౌత్య పరమైన పోరాటాన్ని భారత్ ముమ్మరం చేస్తూ ప్రపంచ దేశాలకు పాకిస్తాన్ వైఖరిని ఎండగడుతూ ఆర్థికంగా,వాణిజ్య పరంగా ప్రపంచదేశాలతో సంబంధాల పరంగా మరిన్ని చిక్కులు సృష్టించబోతోంది భారత్. భారత్ పోరాటానికి తలొగ్గి ఉగ్ర సంస్థలు ఉగ్రవాదులపై పాక్ చర్యలు తీసుకుంటుందా లేక కయ్యానికి మరోసారి కాలుదువ్వుతుందా అనేది వేచిచూడాలి. ఆపరేషన్ సింధూర్‌పై వివిధ దేశాల్లో అవగాహన పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన అఖిలపక్ష ప్రతినిధి బృందానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధిగా ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం తృణమూల్ కాంగ్రెస్ నుంచి మొదట ఎంపీ యూసుఫ్ పఠాన్‌ని ఈ బృంద సభ్యుడిగా ఎంపిక చేసింది. ఈ ఏకపక్ష నిర్ణయాన్ని మమతాబెనర్జీ వ్యతిరేకించటంతో యూసుఫ్ పఠాన్ బృందంనుంచి వైదొలిగారు. కాంగ్రెస్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనా శశిథరూర్ ఆ పార్టీనుంచి ఓ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, టీడీపీ ఎంపీలు లావు కృష్ణ దేవరాయలు, గంటి హరీష్‌మాధుర్‌కి విదేశాలకు వెళ్లే అఖిలపక్ష కమిటీల్లో చోటు దక్కింది. అంతర్జాతీయ పర్యటనల్లో భాగంగా ఈ బృందాలు ఆయా దేశాల ప్రభుత్వాధినేతలతోపాటు పార్లమెంటేరియన్లు, మేధావులు, మీడియా సభ్యులను కలుస్తాయి. 59మంది సభ్యులతో కూడిన ఏడు అఖిలపక్ష బృందాలు 33 దేశాల్లో సుమారు 10 రోజులపాటు పర్యటిస్తాయి.

# దేశానికి ద్రోహులు.. ఇంట్లో మాత్రం శుద్ధపూసలు.. వెలుగులోకి సంచలనాలు..!




**(లోకల్ గైడ్):**ఒకడేమో దేశంపై కుట్ర చేశాడు. మానవ బాంబులను ఉపయోగించి వీలైనంత మందిని హతమార్చేందుకు ప్లాన్ చేశాడు. మరొకడు యాంటీ ఇండియా గ్రూపులో చేరి దేశంపై సైబర్ వార్‌కు దిగాడు. మరో కిలాడీ లేడీ.. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రు దేశానికి అమ్మేసింది. ఇలాంటి 17 మంది దేశద్రోహులను గుర్తించిన పోలీసులు.. మిగిలిన వారి జాడ వెలికితీసే పనిలో పడ్డారు. అయితే కరుడు గట్టిన ఈ ద్రేశద్రోహులను.. శుద్ధపూసలని చెబుతున్నారు వారి కుటుంబ సభ్యులు. హైదరాబాద్‌లో పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో సిరాజ్, సమీర్ అనే యువకులను అరెస్ట్ చేసిన ఎన్ఐఏ అధికారులు వారినుంచి ఉగ్ర సమాచారం రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పేలుళ్ల కుట్రపై దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఐసిస్ భావజాలానికి ఆకర్షితులై పేలుళ్లకు సిద్ధపడ్డారు సిరాజ్, సమీర్. తన ఉనికిని చాటుకునేలా జనసాంద్రత ఎక్కువగా ఉన్నచోట భారీ పేలుళ్లకు కుట్ర చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా సేకరిస్తున్నారు ఎన్ఐఏ అధికారులు. అయితే ఇంత జరుగుతున్నా కూడా తన తమ్ముడు అమాయకుడని చెబుతోంది సమీర్ సోదరి ఆలియా. అతడికి లిఫ్ట్‌ను రిఫేర్ చేయడంతో తప్ప మరో విషయం తెలియదని వాపోతోంది. మరోవైపు వీడియోల మాటున విదేశీ గూఢచర్యం చేస్తూ పట్టుబడింది జ్యోతి మల్హోత్రా అనే యూట్యూబర్. పాక్ ఏజెంట్లతో డీల్స్ కుదుర్చుకుని దేశ రహస్యాలను అమ్మేసింది. ఈమె కేసును విచారించే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పెహల్గామ్ ఘటన వెనుక కూడా ఈమె హస్తం ఉందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో సబ్ స్క్రైబర్స్‌నే కాదు పుట్టిన నేలనూ, కన్నవారినీ అడ్డంగా, నిలువునా మోసం చేసింది ఈ దేశద్రోహి. అయితే ఇంత చేసినా తన కుమార్తెపై ఇసుమంతైనా అనుమానం రాలేదంటున్నాడు ఆమె తండ్రి హరీష్. ఆమె ఢిల్లీ వెళ్లి వస్తున్నట్టు తనకు తెలుసు తప్ప.. పాకిస్తాన్‌కు వెళ్లిన విషయమే తనకు తెలియదంటున్నాడు. జ్యోతి, సమీర్, సిరాజ్‌లే కాదు నిత్యం మనతోనూ ఉండి మనపైనే కుట్రలు చేస్తున్నారు అనేక మంది దేశద్రోహులు. మన మధ్యనే మన చుట్టూ ఉంటూ.. నిశ్శబ్దంగా ఎవరి పనుల్లో వాళ్ళు ఉంటున్నారు. అయితే అదను చూసి దేశంపై దాడికి దిగుతున్నారు. ఇదే క్రమంలో సైబర్ టెర్రరిస్ట్‌గా మారిన జాసిమ్ అన్సారీ అనే వ్యక్తిని గుజరాజ్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యాంటీ ఇండియా గ్రూపులో చేరి ప్రభుత్వ వెబ్‌సైట్లపై సైబర్ దాడులు చేశాడు ఈ దేశద్రోహి. ప్రస్తుతం ఇలాంటి ద్రోహుల జాడ కనిపెట్టే పనిలో పడ్డాయి భద్రతా దళాలు. శత్రుదేశంతో చేతులు కలిపి దేశంలో కుట్రలు చేస్తున్న ఇలాంటివారిని వలవేసి పట్టుకుంటున్నారు.

# ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన డ్రోన్లు ఏ దేశాల వద్ద ఉన్నాయో తెలుసా ?



**(లోకల్ గైడ్):**ప్రపంచవ్యాప్తంగా డ్రోన్ టెక్నాలజీ అనూహ్యంగా దూసుకుపోతుంది. ఆధునిక యుద్ధాల్లో వీటి పాత్ర కీలకంగా మారిపోయింది. సైనిక వ్యూహాల్లో డ్రోన్లు అంతర్భాగంగా మారిపోయాయి. గూఢచర్యం నుంచి ప్రత్యక్ష దాడుల వరకు ఈ మానవరహిత వైమానిక వాహనాలు యుద్ధభూమిలో సరికొత్త శకాన్ని ఆరంభించాయి. ఇటీవల భారత్-పాక్ సరిహద్దులో పాకిస్తాన్ నుంచి వచ్చిన వందలాది డ్రోన్లను భారత వాయు రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా కూల్చివేసింది. అలాగే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలోనూ ఇరు దేశాలు డ్రోన్లను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన డ్రోన్లను కలిగి ఉన్న దేశాలు ఏవో, వాటి ప్రత్యే కతలు ఏంటో వివరంగా ఈ వార్తలో తెలుసుకుందాం.

డ్రోన్ అంటే ఏమిటి?

డ్రోన్‌లు సాధారణంగా చిన్న లేదా మధ్యస్థ పరిమాణంలో ఉండే మానవరహిత వైమానిక వాహనాలు . వీటిని రిమోట్ కంట్రోల్ ద్వారా గానీ, లేదా ముందే ప్రోగ్రామ్ చేసిన మార్గంలో ఆటోమేటిక్‌గా గానీ ఆపరేట్ చేస్తారు. రోబోటిక్స్, ఏరోనాటిక్స్, అత్యాధునిక సెన్సార్ల కలయికతో ఇవి పనిచేస్తాయి. సైనిక అవసరాలకే కాకుండా, డ్రోన్‌లను ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ, మ్యాపింగ్, నిఘా, వ్యవసాయం (స్ప్రింగ్లింగ్), ప్యాకేజింగ్ డెలివరీ, పరిశోధన, మౌలిక సదుపాయాల తనిఖీ వంటి అనేక రంగాల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు.

అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ల కలిగిన దేశాలు

అమెరికా దగ్గర MQ-9 రీపర్ అనే డ్రోన్ ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్ %మీు%-9 రీపర్ ఇదే. దీనిని అమెరికా తన సొంత అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించింది. శత్రు స్థావరాలను గుర్తించడానికి, ప్రత్యక్ష దాడులు చేయడానికి ఈ డ్రోన్‌ను వినియోగిస్తారు. ఇది ఎక్కువసేపు గాలిలో ఉండగలదు. చాలా ఎత్తులో ఎగరగలదు. లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. MQ-9 రీపర్ దాదాపు 1,900 కిలోమీటర్ల (19,000 కిలోమీటర్లు కాదు) వరకు ప్రయాణించగలదు.

అలాగే, 50,000 అడుగుల (సుమారు 15 కిలోమీటర్లు) ఎత్తులో కూడా ప్రయాణించగల సామర్థ్యం దీనికి ఉంది. ఒక్కో MQ-9 రీపర్ డ్రోన్ ధర దాదాపు రూ. 125 కోట్ల నుంచి రూ. 250 కోట్ల వరకు ఉంటుంది.అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ల జాబితాలో టర్కీ రెండో స్థానంలో ఉంది. టర్కీ వద్ద బేరక్తార్ TB2 , అకిన్సీ వంటి శక్తివంతమైన డ్రోన్‌లు ఉన్నాయి. ఇవి తక్కువ ధరలో అధిక నాణ్యత, సమర్థతను కలిగి ఉండటం విశేషం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ వీటిని సమర్థవంతంగా ఉపయోగించింది. ఇటీవల పాకిస్తాన్‌కు టర్కీ సరఫరా చేసిన డ్రోన్‌లను భారత్ విజయవంతంగా కూల్చివేసింది.డ్రోన్ టెక్నాలజీలో చైనా మూడో స్థానంలో నిలిచింది. చైనా వద్ద అనేక ప్రత్యేకమైన డ్రోన్‌లు ఉన్నాయి, వాటిలో వింగ్ లూంగ్ 2 మీడియం ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ డ్రోన్ ముఖ్యమైనది. ఈ డ్రోన్‌ను ప్రధానంగా నిఘా వ్యవస్థ, గూఢచర్య కార్యకలాపాల కోసం చైనా వాడుతోంది. డ్రోన్ టెక్నాలజీలో ఇజ్రాయెల్ నాలుగో స్థానంలో ఉంది. ఇజ్రాయెల్ వద్ద హీరోన్ టీపీ అనే అత్యాధునిక డ్రోన్ ఉంది. ఇది 12.5 కిలోమీటర్ల (41,000 అడుగులు) ఎత్తు వరకు ప్రయాణించగలదు మరియు 27 గంటల వరకు ఏకధాటిగా ఆపరేట్ చేయవచ్చు. ఈ హీరోన్ టీపీ డ్రోన్‌లను భారతదేశం కొనుగోలు చేసింది. భారత ఆర్మీ వీటిని సమర్థవంతంగా వినియోగిస్తోంది.డ్రోన్ టెక్నాలజీలో భారతదేశం ఐదో స్థానంలో ఉంది. భారత్ వద్ద స్వదేశీ పరిజ్ఞానంతో అభి వృద్ధి చేసిన రుస్తోమ్-2 డ్రోన్‌లు ఉన్నాయి, వీటిని తపాస్-బీహెచ్ డ్రోన్‌లు అని కూడా పిలుస్తారు. టాక్టికల్ ఎయిర్ బార్న్ ప్లాట్‌ఫామ్ ఫర్ ఏరియల్ సర్వైలెన్స్ అని అర్థం. ఇవి మానవరహిత వాహనాలు. ఈ డ్రోన్‌లకు ఆయుధాలు, రాడార్లు, ఇతర యుద్ధ సామగ్రిని మోసుకెళ్లగల సామర్థ్యం ఉంది. భారతదేశం డ్రోన్ టెక్నాలజీలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో వేగంగా ముందుకు సాగుతోంది.ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల ప్రాము ఖ్యత రోజురోజుకు పెరుగుతోంది. భద్రతా దళాలకు ఇవి కీలకమైన ఆయు ధాలుగా మారాయి. నిఘా, దాడులతో పాటు లాజిస్టిక్స్, సరిహద్దు పర్య వేక్షణ లోనూ వీటి పాత్ర అనిర్వచనీయం. రాబోయే కాలంలో డ్రోన్ టెక్నా లజీలో మరిన్ని విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని అంచనా వేస్తు న్నారు. ఈ రంగంలో పెట్టుబడులు, పరిశోధనలు మరింత పెరిగే అవకాశం ఉంది.

## అరాచక పాలన.. భయపెట్టి పాలించడం మూర?త్వం..!



**(లోకల్ గైడ్):అమరావతి,:** ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందన్న ఆయన.. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర?త్వం అన్నారు.. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవుచెప్పారు.. అసలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని స్పష్టం చేశారు.. కట్టుకథలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.. ఇక, వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణమైన విషయం అన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశీ నిధులు ఆపడం దుర్మార్గం అని ఫైర్ అయ్యారు.. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. కాగా, ఏపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం రోజు సంచలన వ్యాఖ్యలుచేసిన విషయం విదితమే.. ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇప్పుడు ఉన్న అధికారులు అన్యాయమైన పనులు చేస్తే.. రేపు మళ్లీ మన రోజు వస్తుంది.. ఇప్పుడు పేర్లు రాసిపెట్టుకొంది.. రిటైర్డ్ అయినా.. విదేశాలకు పారిపోయినా.. తీసుకొచ్చిన సినిమా చూపిస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే..

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ సంచలన ఆరోపణలు..

### సోనియా, రాహులే కీలకం!



**(లోకల్ గైడ్):న్యూఢిల్లీ,:** నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు గుప్పించింది. ఈ నేరంలో వీరు 142 కోట్ల రూపాయల లబ్ధి పొందారని పేర్కొనింది. ఈరోజు ఢిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణలో భాగంగా ఈడీ తరపు లాయర్ ఈ వాదనలు వినిపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో సోనియా, రాహుల్ గాంధీలకి గతంలో పలుమార్లు ఈడీ అధికారులు విచారణ చేశారు. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి నడిపించారన్న ఫిర్యాదులతో ఈడీ, సీబీఐ విచారణ చేపట్టింది. సీబీఐ దర్యాప్తు మధ్యలోనే నిలిచిపోయినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం ఇంకా కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబర్లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు స్టార్ట్ చేసింది. కాగా, ఇందులో భాగంగా ఢిల్లీ, ముంబై, లక్నో భవనాలకు ఈడీ నోటీసులు అంటించినట్లు తెలిపింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని వెల్లడించింది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని చెప్పింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ కొనసాగుతుంది అన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఛార్జిషీట్ దాఖలు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. అందులో కాంగ్రెస్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను వెల్లడించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేయగా.. దీనిపై తాజాగా విచారణ కొనసాగింది.

## తిరువూరు కౌన్సిలర్లను అభినందించిన వైఎస్ జగన్

### వైఎస్ జగన్‌ని కలిసిన తిరువూరు కౌన్సిలర్లు
### తమపై టీడీపీ నేతల దాడి, దౌర్జన్యం వివరించిన కౌన్సిలర్లు
### కూటమి సర్కార్ అరాచకాలను ధీటుగా ఎదుర్కొందామన్న వైఎస్ జగన్
### చట్టపరంగా, న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుంది
### టీడీపీ నేతలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా నిలిచినందుకు అభినందనలు



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరువూరు కౌన్సిలర్లు బుధవారం కలిశారు. తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా తమపై టీడీపీ నాయకుల దాడి, దౌర్జన్యం గురించి వైఎస్ జగన్‌కు కౌన్సిలర్లు వివరించారు. పోలీసులు, కూటమి నేతలు, టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన తీరును పార్టీ నేతలు వైఎస్ జగన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజారిటీ లేకపోయినా బరితెగించి అనైతిక రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను, దాష్టికాలను ధీటుగా ఎదుర్కొందామన్నారు. చట్టపరంగా, న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుందన్న వైఎస్ జగన్.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా నిలిచినందుకు అభినందనలు తెలిపారు.

## కరోనా కేసుల్లో మరో కొత్త వేరియంట్..



**(లోకల్ గైడ్):న్యూఢిల్లీ,:** కొవిడ్ మహమ్మారి పలు రకాలుగా రూపాంతరం చెందుతోంది. ఒక్కో వేరియంట్ ఒక్కో విధంగా ప్రజల ప్రాణాలను హరించి వేస్తోంది. చైనాలో ఇటీవల వెలుగులోకి వచ్చిన కరోనా కేసుల్లో మరో కొత్త వేరియంట్ బయటపడినట్లు తెలుస్తోంది. అక్కడ ఓ 8 ఏళ్ల చిన్నారి మృతితో ఈ కొత్తరకం వైరస్ గురించి ఆరోగ్య నిపుణులకు అర్థమైంది. చైనాలో ఓ 8 ఏళ్ల చిన్నారి కొవిడ్-19 వైరస్ తో మృతి చెందింది. ఆ చిన్నారి మెదడులోకి కరోనా వైరస్ వెళ్లింది. దీంతో ఆ పాప చావుకు ముందు కోమాలోకి వెళ్లిపోయింది. అలా కొద్దిరోజులకు మృతి చెందింది. దీంతో ఇదో అరుదైన వేరియంట్‌గా అక్కడి వైద్యులు అభిప్రాయపడుతున్నారు. వైద్యులు తెలిపిన ప్రకారం.. ఆ చిన్నారికి మొదట జ్వరం వచ్చింది. చర్మంపై దురదలు,కాళ్లు, చేతులపై దురదలు వచ్చాయి. తలనొప్పి తీవ్రంగా ఉంది. వాంతులు చేసుకుంది. వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమె బ్రెయిన్ లోకి కొవిడ్ వైరస్ వెళ్లినట్లు వైద్యులు ధృవీకరించారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు ఆమె కాళ్లు చేతులు వంకర్లు తిరిగాయని వైద్యులు పేర్కొన్నారు. కొవిడ్- 19 సోకడం వల్ల ఆమె అరుదైన బ్రెయిన్ డిసార్డర్ బారిన పడినట్లు తెలిపారు. చిన్నారికి చైనాలోని గువాంగ్ జో వుమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ ఆస్పత్రిలో చేర్పించగా అక్కడి వైద్యులు పరీక్షలు చేసి నిర్ధారించారు. ఎక్యూట్ నెక్రోటైసింగ్ ఎన్ సెఫలోపతి అనే బ్రెయిన్ డిజార్డర్ కారణంగా చిన్నారి కోమాలోకి వెళ్లినట్లు అభిప్రాయానికి వచ్చారు. కొవిడ్ 19 సోకడంతోనే ఈ బ్రెయిన్ డిజార్డర్ వచ్చినట్లు తెలిపారు. కొవిడ్ వైరస్ మెదడులోకి వెళ్లడం ద్వారా న్యూరో సంబంధిత సమస్యలు తలెత్తుతాయని వైద్యులు భావిస్తున్నారు. గువాంగ్ జో వుమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ ఆస్పత్రి వైద్యులు.. ప్రస్తుతం చిన్నారులకు కొవిడ్ నుంచి రక్షణ అనే అంశంపై అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం అందుతోంది.

# పర్యాటకులను మైమరిపించే శిల్ప సౌందర్యం

### అద్భుత శిల్పాల మ్యూజియం
### గత వైభవాన్ని చాటుతున్న అలంపూర్ పురావస్తు ప్రదర్శనశాల
### అంతర్జాతీయ ప్రదర్శనలతో ఖ్యాతి

అలంపూర్: అద్భుత శిల్పాల రమణీయం పురాతన శిల్ప సౌందర్యంలోనే కన్పిస్తుంది. పురాతన ఇతిహాసాలు, గాథలు, ప్రకృతి వింతలు, విశేషాలు, రాజరికపు గుర్తులు, సిరి సంపదలు, మనుషుల వేషధారణ, సంప్రదాయం వంటి అనేక అంశాలను శిల్పులు తమ శిల్ప కళ ద్వారా భావితరాలకు తెలియజేసే ప్రయత్నం చేశారు. పురాతన చరిత్ర కలిగిన ప్రాంతాల్లో ఇలాంటి శిల్ప సంపదలు దర్శనమిస్తాయి. పురాతన ఇతిహాసాలకు, శిల్ప సౌందర్య కళకు అలంపూర్ పుట్టినిల్లుగా విరాజిల్లుతోంది. ఇక్కడ వెలసిన పురాతన ఆలయాల్లో శిల్పుల కళానైపుణ్యం పర్యాటకుల మనసులను రంజింపజేస్తాయి. అక్కడక్కడ కనిపించే శిల్పాలే పర్యాటకుల మనసులను ఆహ్లాదపరిస్తే.. అబ్బురపరిచే శిల్ప సమూహం ఒకే చోట కనిపిస్తే శిల్పాకళా ప్రేమికుల ఉల్లాసానికి అవధులుండవు. అలాంటి అద్భుత శిల్పాల సమూహం అలంపూర్ క్షేత్రం పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఈ ప్రాంతంలో లభించిన పురాతన, అరుదైన శిల్పాలను పురావస్తు శాఖ ఒక చోట భద్రపరిచింది. అదే పురాతన శిల్పాల ప్రదర్శన క్షేత్రం. పురావస్తు మ్యూజియంగా ఏర్పాటుచేసి పర్యాటకుల సందర్శనకు అందుబాటులో ఉంచారు.

### 1952లో ప్రారంభం..

అలంపూర్‌లోని పురావస్తు ప్రదర్శనశాలను 1952లో ప్రారంభించారు. ఆలయాల పరిసర ప్రాంతాలతో పాటు సమీప గ్రామాల్లో లభించిన శిలా శాసనాలు, విగ్రహాలు అన్నింటినీ సేకరించి సిద్ధుల మఠంగా పిలవబడే మండపంలో మ్యూజియాన్ని ఏర్పాటుచేశారు. అప్పటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ ఈ మ్యూజియాన్ని ప్రారంభించారు. ఇందులో 26 శిలా శాసనాలు, 188 శిలా విగ్రహాలు ఉన్నాయి. క్షేత్రానికి వచ్చే పర్యాటకులు మ్యూజియాన్ని సందర్శించే అవకాశం కల్పించారు.

### మ్యూజియంలో విశేషం ఇది..

ఉత్తరవాహిణి తుంగభద్ర నదీ తీరాన వెలసిన అలంపూర్ క్షేత్రం ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతోంది. దేశంలో ఉన్న అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీజోగులాంబ అమ్మవారి ఐదవ శక్తి పీఠం ఇక్కడ ఉంది. కోటి లింగాల క్షేత్రంగా అలంపూర్ ప్రసిద్ధిగాంచి.. దక్షిణకాశీగా పిలవబడుతోంది. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తి పీఠంగల క్షేత్రంగా ఖ్యాతి దక్కించుకుంది. ఇక్కడ ఉన్న ఆలయాల్లో ప్రాచీన శిల్పకళకు అద్దంపట్టే శిల్పాలు పర్యాటకులను ఉల్లాసపరుస్తాయి. ఈ క్షేత్రంలో మరో అద్భుతమైన ప్రదేశం పురావస్తు ప్రదర్శనశాల. 6వ శతాబ్దం నుంచి 16వ శతాబ్దం వరకు రాజుల ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వారిచే ఆరాధించబడిన దేవతా మూర్తుల విగ్రహాలు ఇక్కడ కొలువుదీరాయి. 6వ శతాబ్దంలోని బాదామి చాళుక్యుల కళాసంస్కృతికి ఇక్కడ వెలసిన శిల్పాలు నిదర్శనంగా ఉన్నాయి. 1500 ఏళ్ల క్రితం అలంకారానికి ఉపయోగించిన ఆభరణాలు, అప్పటి మహిళల వేషధారణ ఇక్కడి విగ్రహాలలో చూడవచ్చు. ఈ ప్రదర్శన శాలలో వీరాంగవీరులు (భర్త, భార్య ఇద్దరూ శత్రువులతో పోరాడి వీరమరణం పొందిన వారు), వీరుగల్లు, వీరశిలా విగ్రహాలు, వారి బల ప్రదర్శనలు నేటికీ స్పష్టంగా కనిపిస్తాయి. సతీ సహగమనానికి సంబంధించిన విగ్రహాలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.



### అంతర్జాతీయ ఖ్యాతి..

అలంపూర్‌లో లభ్యమై పురావస్తు మ్యూజియంలో భద్రపరిచిన శిల్పాలు దేశ విదేశాల్లో ఖ్యాతిని తెచ్చిపెడుతున్నాయి. ఇక్కడ ఏర్పాటుచేసిన శిల్పాలు కేవలం సందర్శనలకే గాక ప్రపంచ పురావస్తు శిల్పాల ప్రదర్శనలకు వెళ్లి అరుదైన గౌరవాలను దక్కించుకున్నాయి. 1977లో ఇక్కడి నటరాజ మూర్తి విగ్రహాన్ని లండన్‌లో ప్రదర్శించడం జరిగింది. అలాగే 1984లో సూర్య విగ్రహాన్ని జర్మనీలో, 2008లో సూర్య, నాగ, మహిషాసురమర్ధిని విగ్రహాలను బెల్జియంలో ప్రదర్శించగా ఖ్యాతి గడించాయి.

### మంత్రముగ్ధులను చేసే విగ్రహాలు..

శిల్పాచార్యులు స్థానికంగా లభించే నల్లరాతి శిలతో అందంగా నటరాజ విగ్రహాన్ని చెక్కారు. ఈ విగ్రహంలో కనిపించే శరీర సౌష్టవాలు నాట్యభంగిమలు నాట్యకళాకారులను మంత్రముగ్ధుల్ని చేస్తాయి. అదే విధంగా 7-8 శతాబ్దాలకు చెందిన సూర్య విగ్రహం కూడా మెత్తటి ఎర్రఇసుక, రాతిని ఉపయోగించి తయారు చేశారు. 'సప్తాస్వ రథసమారూఢం'అన్నట్టుగా ఏడు గుర్రాలతో ఒకే చక్రం కలిగిన రథం, ఉషా, ఛాయా సమేతంగా సూర్య విగ్రహాన్ని అందంగా మలిచి ఉన్న ఈ విగ్రహం చూపరులను ఆకట్టుకుంటుంది. ఇక 6-7 శతాబ్దాలకు చెందిన నాగబంధ విగ్రహాన్ని పరిశీలిస్తే.. పద్మ బంధంలో ఏడు తలలు కలిగి మానవ ఆకృతిని పోలి ఉన్న నాగబంధ విగ్రహం కళాకారులను మనసు దోచుకుంటుంది. 7-8 శతాబ్దాలకు చెందిన మహిషాసురమర్దిని విగ్రహం కూడా అలనాటి దేవీభాగవతాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపిస్తుంది. అసుర సంహారం కోసం మహిషాసురిడిని సంహరించి మహిషి తలపై తాండవం చేస్తున్నట్టు ఆదిపరాశక్తి అభయముద్రలో దర్శనమిస్తుంది. అలాగే అలనాటి వైభవాన్ని చాటి చెప్పే స్తంభాలను నేటి తరాలవారిని అదరహో అనిపిస్తాయి. ఈ స్తంభంపై మలచబడిన శిల్పా ఆకృతులను పరిశీలిస్తే పట్టుచీరలపై ఉన్న బార్డర్ల డిజైన్‌లు తలపిస్తున్నాయి.

### నంది వాహనంపై శివపార్వతులు..



పరమశివుడి రూపం ఎక్కడ చూసినా లింగరూపంలోనే దర్శనమిస్తుంది. సతీ సమేతుడై ఉన్న పార్వతీ పరమేశ్వరుడు నంది వాహనంపై ఆశీనులై దర్శనమివ్వడం అనేది చాలా అరుదు. కానీ అలంపూర్‌లో మాత్రం దేవతా స్వరూపంలో, అది కూడా శివుడు పార్వతీ సమేతుడై నంది వాహనంపై కూర్చుని ఉండటం ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది. అలాంటి విగ్రహం చూడాలంటే అలంపూర్ మ్యూజియానికి రావాల్సిందే.

### శిలాశాసనం ద్వారా తెలిసేదేమిటంటే..

ఆలయాల మనుగడ కోసం ఆనాటి రాజులు ఎన్నో భూములను మాణ్యాలుగా సమర్పించారు. సూర్య, చంద్రులు ఉన్నంత వరకు ఈ మాణ్యాలు ఆలయాలకు చెందాల్సిందేనని.. అలాంటి మాణ్యాలను ఎవరైనా హస్తగతం చేసుకుంటే గోవధ చేసినంత పాపం వస్తుందని తెలియజేస్తూ ఆ శాసనంపై సూర్య, చంద్రులు, లింగం, ఆవు, ఖడ్గం వంటి బొమ్మలతో శిలాశాసనం చేశారు. అది హలగన్నడ లిపిలో కనిపిస్తుంది.

# మొత్తం జనాభాలో 76 శాతం మందికి ఉష్ణోగ్రతల ముప్పు

### ఉరుముతున్న ఉష్ణోగ్రతలు
### దేశంలో అధికం నుంచి అత్యధిక హీట్ రిస్క్ కేటగిరీలో 57 శాతం జిల్లాలు
### 'కౌన్సిల్ ఆన్ ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్' అధ్యయనంలో వెల్లడి

**(లోకల్ గైడ్):** శిలాజ ఇంధనాల వాడకం నానాటికీ పెరిగిపోతుండడం, తద్వారా వాతావరణ మార్పులు సంభవిస్తుండడంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. భారత్ సైతం ఇందుకు మినహాయింపు కాదు. దేశంలో 57 శాతం జిల్లాలు అధికం నుంచి అత్యధిక హీట్ రిస్క్ కేటగిరీలో ఉన్నట్లు ఢిల్లీకి చెందిన వాతావరణ సంస్థ కౌన్సిల్ ఆన్ ఎనర్జీ ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్(సీఈఈడబ్ల్యూ) వెల్లడించింది. దేశంలోని మొత్తం జనాభాలో ఏకంగా 76 శాతం మంది ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతల ముప్పును ఎదుర్కొంటున్నట్లు తేల్చిచెప్పింది. ఈ మేరకు మంగళవారం ఒక నివేదిక విడుదల చేసింది. ఢిల్లీ, మహారాష్ట్ర, గోవా, కేరళ, గుజరాత్, రాజస్తాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ సహా పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో హీట్ రిస్క్ అత్యధికంగా ఉన్నట్లు తెలియజేసింది. గత పదేళ్లలో అత్యధిక వేడి కలిగిన పగటి దినాల కంటే అత్యధిక వేడి కలిగిన రాత్రి దినాల సంఖ్య వేగంగా పెరిగినట్లు వివరించింది. అధ్యయనంలో భాగంగా సీఈఈడబ్ల్యూ సంస్థ 734 జిల్లాలకు సంబంధించిన హీట్ రిస్క్ ఇండెక్స్(హెచ్ఆర్ఐ)ను అభివృద్ధి చేసింది.



ఇందుకోసం 1982 నుంచి 2022 వరకు.. 40 ఏళ్ల వాతావరణ గణాంకాలు, ఉపగ్రహ చిత్రాలు ఉపయోగించుకుంది. ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితులు, జల వనరులు, భూవినియోగం, పచ్చదనం తదితర అంశాలను అధ్యయనం చేసింది. జనాభా, భవనాలు, ఆరోగ్య, సామాజిక-ఆర్థిక అంశాలు, పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు, వాతావరణంలో తేమ వంటి అంశాలను సైతం పరిగణనలోకి తీసుకుంది. 734 జిల్లాలకు గాను 417 జిల్లాలు హై నుంచి వెరీ హై రిస్క్ కేటగిరీల్లో ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. ఇందులో 151 జిల్లా హై రిస్క్, 266 జిల్లాలు వెరీ హై రిస్క్ విభాగంలో ఉన్నాయి. 201 జిల్లాలు సాధారణ, 166 జిల్లాలు తక్కువ లేదా అతి తక్కువ హీట్ రిస్క్ విభాగాల్లో నిలిచాయి. ఉష్ణోగ్రతలు సాధారణం లేదా తక్కువగా ఉన్నట్లయితే దాని అర్థం వేడి వల్ల ముప్పు లేనట్లు కాదని, సీఈఈడబ్ల్యూ స్పష్టంచేసింది. ఇతర జిల్లాల కంటే కొంత తక్కువగా ఉన్నట్లు మాత్రమే భావించాలని పేర్కొంది. దేశంలో అధిక ఉష్ణోగ్రత కలిగిన రోజులు పెరుగుతున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన రోజులు అంతకంటే ఎక్కువగా పెరుగుతుండడం గమనార్హం. అంటే మనుషులకు ముప్పు సైతం అదే స్థాయిలో పెరుగుతున్నట్లే లెక్క. ఉష్ణోగ్రతలు అత్యధికంగా మనుషులు తట్టుకోలేరు. అది ప్రమాదకరమే. శారీరకంగా, మానసికంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పల్లెలతో పోలిస్తే పట్టణాలు, నగరాల్లో అధిక ఉష్ణోగ్రత కలిగిన రాత్రి దినాలు అధికంగా నమోదవుతున్నాయి. అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్టే ఇందుకు కారణం. 10 లక్షలకుపైగా జనాభా ఉన్న జిల్లాలతోపాటు ముంబయి, బెంగళూరు, భోపాల్, జైపూర్, ఢిల్లీ, చెన్నై వంటి నగరాల్లో అధిక ఉష్ణోగ్రత కలిగిన రాత్రి దినాల సంఖ్య భారీగా పెరిగింది. చల్లగా ఉండే హిమాలయా ప్రాంతాల్లోనూ అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన పగటి, రాత్రి రోజుల సంఖ్య పెరుగుతోంది. సున్నితంగా ఉండే పర్వత ప్రాంత భౌగోళిక స్థితిగతులను ఈ పరిణామం తీవ్రంగా ప్రభావితం చేయనుంది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన పగటి, రాత్రి రోజుల సంఖ్య 15 చొప్పున పెరిగింది. ఈ ప్రతి ఏటా వేసవిలో ఈ పెరుగుదల కనిపిస్తోంది. ఉత్తర భారతదేశంలో వేసవి తేమ గత పదేళ్లలో 30-40 శాతం నుంచి 40-50 శాతం పెరిగింది. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా 2030 నాటికి 3.5 కోట్ల ఉద్యోగాలను కోల్పోతామని, జీడీపీలో 4.5 శాత తగ్గుదల నమోదవుతుందని సీఈఈడబ్ల్యూ అధ్యయనం అంచనా వేసింది. ఇండియాలో 2024లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా 45,000కుపైగా గుండెపోటు కేసులు నమోదయ్యాయి. 159 మరణాలు సంభవించాయి. ఇవన్నీ అధికారికంగా నమోదైన గణాంకాలే. నమోదు కానివి ఇంకెన్నో ఉంటాయి.

# బొప్పాయి.. లాభమేనోయి..

### ఎకరాకు 30 టన్నుల దిగుబడి
### టన్ను కాయలకు రూ.5 వేల రాబడి
### సాగుకు రైతుల మొగ్గు

**(లోకల్ గైడ్):** దేవరపల్లి: పొగాకు, జీడిమామిడి పంటలకు మార్కెట్లో గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో ప్రత్యామ్నాయంగా పండ్ల తోటల సాగుపై రైతులు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా బొప్పాయి సాగుతో లాభాలు సాధిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని 326 హెక్టార్లలో రైతులు బొప్పాయి సాగు చేస్తున్నారు. ముఖ్యంగా కడియం, అనపర్తి, దేవరపల్లి, నల్లజర్ల, గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు మండలాల్లో దీని సాగు అధికంగా ఉంది. తెగుళ్లను తట్టుకునే రకాల మొక్కలను మహారాష్ట్ర నుంచి తీసుకుని వచ్చి, తోటలు వేసి అధిక దిగుబడులు సాధిస్తున్నారు. బొప్పాయిలో అనేక రకాల వంగడాలున్నప్పటికీ ఎక్కువ మంది పింక్, కో-786, తైవాన్ రెడ్ లీడ్, స్వీట్ బరీ రకాలను ఎక్కువగా సాగు చేస్తున్నారు. మొక్క వేసిన 9 నెలల్లో కాపు వస్తోంది. రెండు నుంచి నాలుగేళ్ల పాటు ఎకరాకు 30 నుంచి 40 టన్నుల చొప్పున దిగుబడి వస్తోంది. దిగుబడి బాగుంటే నాలుగేళ్ల వరకూ తోటలు ఉంటాయి. కొంత మంది రెండేళ్లకే తోటలను తొలగిస్తున్నారు. మొదటి రెండేళ్లు దిగుబడి, పండు నాణ్యత, సైజు బాగుంటాయి. ఒక్కో పండు 2 నుంచి 4 కిలోల బరువు ఉంటుంది. ఎకరాకు రూ.1.50 లక్షల ఆదాయం వస్తోందని, పెట్టుబడి రూ.60 వేల నుంచి రూ.70 వేలు అవుతోందని చెబుతున్నారు.

### ఆరోగ్య ప్రయోజనాలు

బొప్పాయి పండుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. చర్మం, కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గడానికి, గుండె సంబంధిత సమస్యల నివారణకు తోడ్పడుతుంది. బొప్పాయిలో సమృద్ధిగా లభించే విటమిన్-సి దంతాల చిగుళ్ల ఆరోగ్యానికి, రక్తవృద్ధికి, రోగ నిరోధక శక్తి పెంపుదలకు తోడ్పడుతుంది. విటమిన్-బి నోటిపూత, తెల్లమచ్చలు, పెదాల పగుళ్లు రాకుండా కాపాడుతుంది. కెరోటిన్, ఎ, బి, సి, ఇ విటమిన్లు, ఖనిజాలు, ఫ్లేవొనాయిడ్‌లు, ఫోలేట్‌లు, పాంథోనిక్ ఆమ్లాల వంటి పోషకాలు బొప్పాయి పండులో పుష్కలంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఇన్ని విధాల ఆరోగ్యం కలిగించేది కావడంతో బొప్పాయి పండును ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నారు.



### దిగుబడి బాగుంది

నేను నాలుగెకరాల్లో బొప్పాయి పంట వేశాను. రెండు కోతలు జరిగాయి. ఎకరాకు 20 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను కాయలకు రూ.10 వేలు లభించాయి. ప్రస్తుతం టన్ను కాయలు రూ.5 వేలు పలుకుతున్నాయి. రావులపాలెం, అమలాపురం ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి కాయలు కొనుగోలు చేసి, కోల్‌కతా, భువనేశ్వర్ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ధర బాగుంటే మంచి ఆదాయం వస్తుంది. జూలైలో తోట వేయగా, ఫిబ్రవరిలో కాపునకు వచ్చింది. మహారాష్ట్ర నుంచి మొక్క రూ.23 చొప్పున కొనుగోలు చేసి తెచ్చాను. ఎకరాకు 700 మొక్కలు పడతాయి. కాయ సైజు, నాణ్యత బాగున్నాయి.

### కొవ్వూరు డివిజన్‌లో అధికం

బొప్పాయి సాగు కొవ్వూరు డివిజన్‌లో ఎక్కువ విస్తీర్ణంలో ఉంది. రాజమహేంద్రవరం డివిజన్‌లోని కడియం, అనపర్తి ప్రాంతాల్లో అక్కడక్కడ తోటలు వేశారు. వాతావరణం అనుకూలించి, తెగుళ్లు లేకుండా ఉంటే రైతులకు ఇది లాభదాయకమైన పంట. రైతులు ఇప్పుడిప్పుడే బొప్పాయి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు.

### కోల్‌కతా, ఒడిశాకు ఎగుమతి

వేసవి అనంతరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులు బొప్పాయి తోటలు వేస్తారు. నల్ల నేలలు, ఇసుక, రాతి నేలలు దీని సాగుకు అనుకూలంగా ఉంటాయి. రాతి నేలలు, కొండ ప్రాంతాల్లో ఈ పంట పండదు. ఏటా మార్చి నుంచి జూన్ వరకూ దిగుబడి వస్తుంది. ఈ ప్రాంతంలో పండించిన బొప్పాయి కాయలు, పండ్లను ఒడిశా, భువనేశ్వర్, కోల్‌కతా వంటి ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒడిశాలోని పలు ప్రాంతాల్లో బొప్పాయి కాయలు కూరగా వండుకొని తింటూంటారు. దీంతో, ఆ ప్రాంతాలకు పచ్చి కాయలు కూడా ఎగుమతి చేస్తున్నారు. వేసవిలో పండ్లకు ఎక్కువ గిరాకీ ఉంటుంది. స్థానికంగా ఉన్న పండ్ల వ్యాపారులు తోటల్లోకి వచ్చి పండు కాయలు కొనుగోలు చేస్తారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో కిలో రూ.10 పలికింది. ప్రస్తుతం రూ.5 పలుకుతోంది.

# చరిత్ర సృష్టించిన సంజూ శాంసన్



సంజూ శాంసన్ ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున 4000 పరుగుల మార్కును తాకిన తొలి ప్లేయర్‌గా రికార్డుల్లోకెక్కాడు. 2013లో ఐపీఎల్ అరంగేట్రం చేసిన సంజూ ఈ ఫ్రాంచైజీ తరపున 148 మ్యాచ్‌లు ఆడి 141.24 స్ట్రయిక్‌రేట్‌తో 4027 పరుగులు చేశాడు. సంజూ తర్వాత జోస్ బట్లర్ (3055), అజింక్య రహానే (2810), షేన్ వాట్సన్ (2372) రాజస్థాన్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లుగా ఉన్నారు. ఐపీఎల్ 2025లో భాగంగా నిన్న (మే 20) సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో 31 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 41 పరుగులు చేసిన సంజూ ఈ ఘనత సాధించాడు. మధ్యలో రెండు సీజన్లు (2016, 2017) మినహాయించి ఐపీఎల్ కెరీర్ మొత్తం రాజస్థాన్‌కే ఆడిన సంజూ ఇప్పటివరకు 176 మ్యాచ్‌లు ఆడి 139.05 స్ట్రయిక్‌రేట్‌తో 4704 పరుగులు చేశాడు. ఇందులో 26 హాఫ్ సెంచరీలు, 3 సెంచరీలు ఉన్నాయి. 2016, 2017 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్‌పై వేటు పడటంతో ఆ రెండు సీజన్లు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడిన సంజూ, ఆ ఫ్రాంచైజీ తరపున 28 మ్యాచ్‌లు ఆడి ఓ శతకం సాయంతో 677 పరుగులు చేశాడు. 2021 సీజన్‌లో రాజస్థాన్ కెప్టెన్‌గా నియమితుడైన సంజూ ఐదు సీజన్లలో ఆ జట్టుకు సారథిగా వ్యవహరించాడు. ఈ సీజన్‌లో సంజూ గాయం కారణంగా చాలా మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో అతని స్థానంలో రియాన్ పరాగ్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించాడు. మొత్తంగా ఈ సీజన్‌లో రాజస్థాన్ పేలవ ప్రదర్శన కనబర్చి లీగ్ నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన ఈ జట్టు కేవలం నాలుగే విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి నుంచి రెండో స్థానంలో నిలిచింది. నిన్న సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో రాయల్స్ ఊరట పొందే విజయం సాధించి సీజన్‌ను ముగించింది. నిన్నటి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఆయుశ్ మాత్రే (43), డెవాల్డ్ బ్రెవిస్ (42), శివమ్ దూబే (39) ఓ మోస్తరు స్కోర్లు చేసి సీఎస్‌కేకు గౌరవప్రదమైన స్కోర్ అందించారు. రాయల్స్ బౌలర్లలో ఆకాశ్ మధ్వాల్, యుద్ధ్‌వీర్ సింగ్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. తుషార్ దేశ్‌పాండే, హసరంగ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం నామమాత్రపు లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్..యశస్వి జైస్వాల్ (36), వైభవ్ సూర్యవంశీ (57), సంజూ శాంసన్ (41), ధృవ్ జురెల్ (31 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో 17.1 ఓవర్లలో నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది.

## ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లకు కొత్త వేదికలు ప్రకటించిన బీసీసీఐ..!



: ఐపీఎల్ 2025 సీజన్ చివరి దశకు సంబంధించి బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. మొదట ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లు హైదరాబాద్, కోల్‌కతాలో నిర్వహించాలని నిర్ణయించినా.. టోర్నమెంట్‌లో వారం రోజుల విరామం తర్వాత వేదికలను మార్చింది. తాజా ప్రకటన ప్రకారం ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు ముల్లాన్‌పూర్ (న్యూ చండీగఢ్), అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నారు. బీసీసీఐ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. 70 ఉత్కంఠ భరితమైన లీగ్ మ్యాచ్‌ల అనంతరం టాప్-2 జట్ల మధ్య మే 29, గురువారం నాడు న్యూ పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం, ముల్లాన్‌పూర్‌లో క్వాలిఫయర్ 1 జరగనుంది. అదే వేదికపై మే 30, శుక్రవారం నాడు ఎలిమినేటర్ మ్యాచ్ కూడా జరుగుతుంది. ఇక అంతకంటే ఎక్కువ ఉత్కంఠ కలిగించే మ్యాచ్‌లు అహ్మదా బాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరగనున్నాయి. క్వాలిఫయర్ 2 (క్వాలిఫయర్ 1 ఓడిపోయిన జట్టు, ఎలిమినేటర్ గెలిచిన జట్టు) మ్యాచ్ జూన్ 1న ఆదివారం జరగనుంది. కాగా జూన్ 3, మంగళవారం నాడు ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇది ఐపీఎల్ 18వ సీజన్ విజేతను తేల్చనున్నది. వేదికల మార్పుకు కారణం కూడా బీసీసీఐ స్పష్టం చేసింది. వాతావరణ పరిస్థితులు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ప్లేఆఫ్స్ కోసం కొత్త వేదికలను ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించినట్లు బీసీసీఐ తెలిపింది. ఇక మరొక మ్యాచ్ వేదిక కూడా మారిన సంగతి బీసీసీఐ వెల్లడించింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మే 23న జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్ నెం. 65ను బెంగళూరులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంకి మార్చారు. అలాగే మే 20 నుండి మిగిలిన లీగ్ దశ మ్యాచ్‌లకు కూడా ఆట నియమాల్లో అదనంగా ఒక గంట సమయం కల్పిస్తున్నట్లు బీసీసీఐ తెలియజేసింది. ఈ మార్పులతో ఐపీఎల్ 2025 చివరి దశ మరింత ఉత్కంఠభరితంగా మారనుంది.





# అతడెలా ఖరీదైన ఆటగాడు?..
# వారికి డబ్బు ఎలా చెల్లిస్తారో తెలుసా?



ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్ దశలో పలు ఫ్రాంచైజీలలోకి కొత్త ఆటగాళ్లు చేరారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో లీగ్ వారం పాటు వాయిదా పడటంతో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాకు చెందిన కొందరు ఆటగాళ్లు అందుబాటులో లేకుండా పోయారు. మరికొంత మంది గాయాలు, ఫిట్‌నెస్ లేమి కారణంగా దూరమయ్యారు. ఈ క్రమంలో ఫ్రాంచైజీలు కొత్త ప్లేయర్లతో వీరి స్థానాలను భర్తీ చేశాయి. ఇందులో భాగంగా ఐదుసార్లు ఐపీఎల్ చాంపియన్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ కొత్తగా ముగ్గురు విదేశీ ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంది. ఈ నెల 26 తర్వాత జాతీయ జట్టుకు అందుబాటులో ఉండేందుకు ముగ్గురు విదేశీ ఆటగాళ్లు ముంబై జట్టును వీడుతుండటంతో... ఫ్రాంచైజీ వారి స్థానాలను మరో ముగ్గురు విదేశీ ఆటగాళ్లతో భర్తీ చేసుకుంది. ఇంగ్లండ్ ప్లేయర్లు జానీ బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్‌తో పాటు శ్రీలంక ఆటగాడు చరిత అసలంకలను జట్టులోకి తీసుకుంది.

**రూ. 5.25 కోట్లు**

బెయిర్ స్టోతో రూ. రూ. 5.25 కోట్లకు, గ్లీసన్‌తో రూ. కోటికి, అసలంకతో రూ. 75 లక్షలతో ఒప్పందం కుదుర్చుకుంది. మిగిలిన రెండు- మూడు మ్యాచ్‌ల కోసమే ముంబై వీరికి పెద్ద మొత్తంలో చెల్లిస్తోందని.. తద్వారా ముంబైతో పాటు కొత్త ఆటగాళ్లతో ఒప్పందాలు కుదుర్చుకున్న ఫ్రాంచైజీలపై అదనపు భారం పడుతోందనే వార్తలు వస్తున్నాయి. ఈ పరిణామాలపై భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ.. "కేవలం ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల కోసం ముంబై జానీ బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లీసన్, చరిత్ అసలంకలను తీసుకుంది.. ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి ముస్తాఫిజుర్ రహ్మాన్ కూడా వచ్చాడు.. ఇక ఆర్సీబీ లుంగి ఎంగిడి స్థానంలో బ్లెస్సింగ్ ముజరబానీని తీసుకుంది.

**ఆడిన మ్యాచ్‌లను బట్టి**

మరి వీళ్లకు ఎంత డబ్బు చెల్లిస్తారని మీరు అనుకుంటున్నారు? చాలా మంది సోషల్ మీడియాలో ఓ నకిలీ వార్తను ప్రచారం చేస్తున్నారు. ఐపీఎల్‌లో బెయిర్‌స్టో అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడని చెబుతున్నారు. కేవలం మూడు మ్యాచ్‌లకే రూ. 5.25 కోట్లు పొందుతున్నాడని అంటున్నారు. ఈ క్రమంలో రిషభ్ పంత్ (రూ. 27 కోట్లు) పేరును కూడా ప్రస్తావిస్తున్నారు. మీరన్నట్లు ఫ్రాంచైజీలు వారితో ఆ ధరకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. కానీ ప్రొ-రెటా ఆధారంగా మాత్రమే వారికి డబ్బు చెల్లిస్తారు. అంటే.. అందుబాటులో ఉ న్న, ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా మాత్రమే ఫీజు ముట్టజెప్పుతారు" అని ఆకాశ్ చోప్రా స్పష్టం చేశాడు.

**ఢిల్లీతో అమీతుమీ**

కాగా ప్లే ఆఫ్స్ బెర్తు దక్కించుకునేందుకు తహతహలాడుతున్న ముంబై జట్టు... పాయింట్ల పట్టికలో తుది నాలుగు స్థానాల్లో నిలిస్తేనే ఈ ముగ్గురు ఆటగాళ్ల సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌తో బుధవారం మ్యాచ్ ఆడనున్న ముంబై.. ఈ నెల 26న పంజాబ్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాతే ఈ ముగ్గురు జట్టుతో కలవనున్నారు. దక్షిణాఫ్రికాకు చెందిన రికెల్టన్, కార్బిన్ బాష్..

ఇంగ్లండ్ ప్లేయర్ విల్ జాక్స్ ఈనెల 26 తర్వాత ముంబై జట్టును వీడనున్నారు. 'జాక్ స్థానాన్ని ఇంగ్లండ్ వికెట్ కీపర్ బెయిర్‌స్టో భర్తీ చేస్తాడు. అతడిని రూ. 5 కోట్ల 25 లక్షలకు ముంబై ఇండియన్స్ జట్టు కొనుగోలు చేసుకుంది. కాగా రికెల్టన్ స్థానంలో జట్టులోకి తీసుకున్న ఇంగ్లండ్ పేసర్ రిచర్డ్ గ్లీసన్‌కు 1 కోటి రూపా యాలు... శ్రీలంక బ్యాటర్ అసలంకను రూ. 75 లక్షలు అందజేస్తారు' అని ఐపీఎల్ పాలక మండలి ఒక ప్రకటనలో తెలిపింది.

# ఢిల్లీ, ముంబై మ్యాచ్ వేదికలో మార్పు.. బీసీసీఐకి లేఖ రాసిన పార్థ్ జిందాల్..?





: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ ముంబై ఇండియన్స్ మధ్య జరగాల్సిన కీలక మ్యాచ్ వేదికను మార్చాలని కోరుతూ ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ భారత క్రికెట్ నియంత్రణ మండలి కి అధికారికంగా లేఖ రాసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్థ్ జిందాల్ ఈ అభ్యర్థన చేయడానికి ప్రధాన కారణం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం పిచ్, మైదాన పరిస్థితులపై నెలకొన్న ఆందోళనే అని తెలుస్తోంది. మే 2025 చివరి వారంలో లేదా జూన్ మొదటి వారంలో ఈ మ్యాచ్ జరగాల్సి ఉండగా, ఆ సమయానికి ఢిల్లీలో విపరీతమైన ఎండలు, పొడి వాతావరణం కారణంగా పిచ్ అనూహ్యంగా ప్రవర్తించే అవకాశం ఉందని, ఇది ఆట నాణ్యతను దెబ్బతీయడమే కాకుండా, ఆటగాళ్ల ప్రదర్శనపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా, ఇటీవల అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన కొన్ని మ్యాచ్‌లలో పిచ్‌పై బంతి తక్కువ ఎత్తులో రావడం, కొన్నిసార్లు అనూహ్యంగా బౌన్స్ అవ్వడం వంటి సమస్యలు కనిపించాయి. ఇది హోమ్ టీమ్ అయిన ఢిల్లీ క్యాపిటల్స్‌కే ప్రతికూలంగా మారుతోందని, తమ జట్టు బలాబలాలకు అనుకూలమైన పిచ్ లభించడం లేదని యాజమాన్యం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్ వంటి బలమైన జట్టుతో తలపడేటప్పుడు, పిచ్ కండిషన్స్ ఆట ఫలితాన్ని నిర్దేశించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, కాబట్టి నిష్పక్షపాతమైన, నాణ్యమైన పిచ్‌పై ఆడాలని వారు కోరుకుంటున్నారు. అంతేకాకుండా, ఢిల్లీలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం ఆటగాళ్ల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై కూడా ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా మధ్యాహ్నం లేదా సాయంత్రం వేళల్లో మ్యాచ్ నిర్వహిస్తే డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తవచ్చని కూడా లేఖలో ప్రస్తావించినట్లు సమాచారం. పార్థ్ జిందాల్ లేఖపై బీసీసీఐ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఐపీఎల్ వంటి ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో షెడ్యూల్ ఖరారైన తర్వాత మ్యాచ్ వేదికలను మార్చడం చాలా అరుదు. అయితే, పరిస్థితుల తీవ్రతను, జట్టు ఆందోళనను పరిగణనలోకి తీసుకుని బీసీసీఐ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ విషయంలో ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ కూడా కీలక పాత్ర పోషించనుంది.

ఈ పరిణామం ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ సమీపిస్తున్న తరుణంలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగే మ్యాచ్ ఇరు జట్లకు కీలకం కానున్న నేపథ్యంలో, మ్యాచ్ వేదిక ఎక్కడ ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఒక్క సీజన్లో ఇన్ని రికార్డులా.. విధ్వంసానికి మొగుడిలా ఉన్నావే..



బీహార్ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ లో సంచలనాలు సృష్టిస్తున్నాడు. గతవేలంలో రాజస్థాన్ ఈ పద్నాలుగేళ్ల పిల్లాడిని కోటి రూపాయలకు దక్కించుకుంది. తొలి మ్యాచ్‌తోనే వైభవ్ అందరి దృష్టిని ఆకర్షించాడు. ఎదుర్కొన్న మొదటి బంతిని సిక్సర్ కొట్టి తన సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడు.

ఈ మ్యాచ్‌లో వైభవ్ 34 పరుగులతో సత్తా చాటాడు. ఈ సీజన్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్ గుజరాత్ టైటాన్స్‌పై నెలకొల్పాడు. 38 బంతుల్లో 101 పరుగులతో ఊచకోత కోశాడు. తరువాతి రెండు మ్యాచ్‌లలో డకౌట్ అయ్యాడు. తాజాగా చెన్నైపై హాఫ్ సెంచరీ చేసి మరోసారి ట్రెండింగ్ లోకి వచ్చాడు.

వైభవ్ ఈ సీజన్లో ఆడిన 7 మ్యాచ్‌ల్లో 252 పరుగులు చేసి పలు రికార్డులు బద్దలు కొట్టాడు. గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లోనే సెంచరీ చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.

2010లో 37 బంతుల్లో సెంచరీతో అగ్రస్థానంలో ఉన్న యూసుఫ్ పఠాన్‌ను వైభవ్ అధిగమించాడు. ఇంకా 20 ఏళ్ల వయసులోపు అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.

ఈ సీజన్లో అతను మొత్తం 24 సిక్సర్లు కొట్టాడు. అత్యధిక స్ట్రైక్ రేట్ కూడా వైభవ్ పేరిటే ఉంది. 206 స్ట్రైక్ రేట్ తో బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. ఐపీఎల్ అరంగేట్రంలో తొలి బంతికే సిక్స్ కొట్టాడు. ఇదొక మైలురాయి అనే చెప్పొచ్చు. ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో అతను 9 సిక్సర్లు కొట్టిన ఇషాన్ కిషన్ రికార్డును బద్దలు కొట్టాడు.

టీ20 ఇన్నింగ్స్‌లో కేవలం బౌండరీల ద్వారా 40 పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడిగా వైభవ్ నిలిచాడు. ఇలా ఒక్కసీజన్లోనే అసాధారణ రికార్డుల్ని తన ఖాతాలో వేసుకుని టీమిండియా భవిష్యత్తు ఆశాకిరణంగా మారాడు. ఈ రికార్డులను బద్దలు కొట్టాలంటే మరో వైభవ్ దిగిరావాల్సిందేనని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారిన 14ఏళ్ల బుడతడు.. వేలతో మొదలై మిలియన్లకు చేరాడుగా



: ఐపీఎల్ 2025 సీజన్‌లో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీ మైదానంలో పరుగుల వరద పారించడమే కాదు, సోషల్ మీడియాలోనూ రికార్డుల మోత మోగిస్తున్నాడు. ఈ కుర్రాడి అద్భుత ప్రతిభకు అభిమానులు ఫిదా అవుతుండటంతో, అతని ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోయింది. కేవలం ఈ ఐపీఎల్ సీజన్‌లోనే లక్షల్లో ఫాలోవర్లను సంపాదించుకుని, సోషల్ మీడియా స్టార్‌గానూ వెలుగొందుతున్నాడు.

సాధారణ కుర్రాడి నుంచి స్టార్‌డమ్‌కు..

రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ.. అతి పిన్న వయసులోనే లీగ్‌లోకి అడుగుపెట్టి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఈ బీహార్ కుర్రాడికి ఐపీఎల్ 2025 సీజన్ ఆరంభానికి ముందు లేదా అతని సంచలన ఇన్నింగ్స్‌లకు ముందు ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 20,000 నుంచి 30,000 మంది ఫాలోవర్లు మాత్రమే ఉండేవారని అంచనా.

సెంచరీతో మొదలైన సునామీ..

ఎప్పుడైతే గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 38 బంతుల్లోనే 101 పరుగులు చేసి ఐపీఎల్ చరిత్రలోనే అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడో.. అప్పటి నుంచి వైభవ్ దశ తిరిగిపోయింది. ఆ ఒక్క ఇన్నింగ్స్ తర్వాత, అతని ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య అమాంతం లక్ష దాటింది. కేవలం ఒకట్రెండు రోజుల్లోనే దాదాపు 70,000 నుంచి 80,000 మంది కొత్త ఫాలోవర్లు వచ్చి చేరడం విశేషం. అతని పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోయింది.

ప్రతి ప్రదర్శనతో పెరుగుతున్న ఆదరణ..

ఆ తర్వాత కూడా వైభవ్ తన అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. కీలకమైన మ్యాచ్‌లలో అర్ధ సెంచరీలు సాధించడం, ముఖ్యంగా మే 20న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీ పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్న దృశ్యం వైరల్ అవ్వడం కూడా అతని ఫాలోవర్ల సంఖ్య మరింత పెరిగేందుకు దోహదపడింది. అతని వినయం, ప్రతిభ యువతను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

లక్షల్లో పెరిగిన ఫాలోవర్లు - ఎంతంటే?

మే 21, 2025 నాటికి వైభవ్ సూర్యవంశీ ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్య 20 లక్షలు (20,99,958) దాటిందని పలు నివేదికలు తెలియజేస్తున్నాయి. సీజన్ ఆరంభానికి ముందు సుమారు 20,000 ఫాలోవర్లతో పోలిస్తే, ఈ ఐపీఎల్ సీజన్‌లోనే దాదాపు 10 లక్షా 80 వేలకు పైగా కొత్త ఫాలోవర్లను వైభవ్ సంపాదించుకున్నాడు. ఇది అతనిపై అభిమానులకు ఉన్న క్రేజ్‌కు నిదర్శనం. యువ వయసులోనే అద్భుతమైన ఆటతీరు, వినయంతో పాటు సోషల్ మీడియాలోనూ తనదైన ముద్ర వేస్తున్న వైభవ్ సూర్యవంశీ, భవిష్యత్తులో భారత క్రికెట్‌కు గొప్ప ఆస్తిగా మారతాడని క్రీడా పండితులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో అతని ఫాలోవర్ల సంఖ్య మరింత పెరగడం ఖాయం. మొత్తంగా, ఐపీఎల్ 2025 వైభవ్ సూర్యవంశీకి క్రికెటర్‌గానే కాకుండా, సోషల్ మీడియా స్టార్‌గా కూడా అద్భుతమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. అతని ఫాలోవర్ల సంఖ్యలో ఈ భారీ పెరుగుదల, యువ ప్రతిభను భారతీయ అభిమానులు ఎంతగా ఆదరిస్తారో చెప్పడానికి నిదర్శనం.

# సినిమా చిత్రం

## ప్రీ ప్రొడక్షన్ ఫుల్ స్వింగ్‌లో బన్నీ- అట్లీ ప్రాజెక్ట్




'పుష్ప 2'తో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐకాన్ స్టార్ ఈ మూవీతో తన కెరీర్‌లోనే నెవర్ బిఫోర్ ఫీట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన 'పుష్ప2' వివాదాల కారణంగా, కంటెట్ వైజ్‌గా కూడా టాక్ ఆఫ్ ది ఇండియాగా నిలిచి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ మూవీ తరువాత అల్లు అర్జున్ క్రేజీ తమిళ్ డైరెక్టర్ అట్లీతో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించడంతో ఇది ప్రస్తుతం ఇండియా వైడ్‌గా హాట్ టాపిక్‌గా మారింది. అట్లీ డైరెక్ట్ చేస్తున్న తొలి తెలుగు సినిమా ఇదే.

అంతే కాకుండా భారీ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ తెలుగులో నిర్మిస్తున్న తొలి మూవీ ఇదే కావడం విశేషం. పాన్ వరల్డ్‌కు మించి ఈ మూవీని హాలీవుడ్ సూపర్ హీరో సినిమాలకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో నెవర్ బిఫోర్ అనే విధంగా అత్యంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురాబోతున్నారు. ఇప్పటికే పలు హాలీవుడ్ వీఎఫ్ ఎక్స్ స్టూడియోలతో చర్చలు జరిపిన టీమ్ ఈ మూవీ కోసం భారీగానే ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్,హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై విడుదల చేసిన వీడియో ఇప్పటికే వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. హాలీవుడ్ సూపర్ హీరో సినిమాల తరహాలో బన్నీ క్యారెక్టర్ సరికొత్త పంథాలో సాగనుందని ఇప్పటికే దర్శకుడు అట్లీ హింట్ ఇవ్వడం తెలిసిందే. వేరు వేరు ప్రపంచాల నేపథ్యంలో సరికొత్తగా సాగనున్న ఈ మూవీలో బన్నీ మూడు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నాడు. ఇదిలా ఉంటే ఈ మూవీ ఎప్పుడు మొదలవుతుంది? ఎలా ఉండబోతోందనే చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వర్క్ స్పీడందుకుంది. ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో సాగుతోంది.

ఈ నేపథ్యంలో దర్శకుడు అట్లీ బుధవారం హైదరాబాద్‌లో ల్యాండ్ కావడం ఆసక్తికరంగా మారింది.

బన్నీని కలిసి ప్రీ ప్రొడక్షన్ కు సంబంధించిన చర్చల్లో పాల్గొనబోతున్నారు. ఎందుకంటే జూన్ నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి.`A22xA6` అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ మూవీని హాలీవుడ్ సంకేతికతను ఉపయోగిస్తూనే భారతీయ విలువతో భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరపైకి తీసుకురానున్నారట. అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా ఈ మూవీని నిలపబోతున్నారట.

వీఎఫ్ ఎక్స్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తీసిపోని స్థాయిలో ఉండనున్న ఈ మూవీకి సంబంధించిన కీలక నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల్ని చిత్ర బృందం త్వరలోనే ప్రకటించనుంది.

## వీరమల్లు 'అసుర హననం'.. బజ్ రగిలింది!

'హరిహర వీరమల్లు' సినిమా మెల్లమెల్లగా మళ్ళీ భారీ బజ్ క్రియేట్ చేస్తోంది. వరుసగా వాయిదాలు పడుతూ వస్తోన్న ఈ సినిమా ఎట్టకేలకు రిలీజ్ టార్గెట్ ను సెట్ చేసుకొని ప్రమోషన్స్ స్టార్ట్ చేసేసింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఈ సినిమాలో బాబీ డియోల్, నిధి అగర్వాల్, నోరా ఫతేహి వంటి స్టార్ కాస్ట్‌తో రూపొందుతోంది. ఈ సినిమా జూన్ 12 విడుదల కానుంది. ఈ నేపథ్యంలో, సినిమా యొక్క ప్రమోషన్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. సినిమా నుంచి మూడవ సింగిల్ 'అసుర హననం' ఈరోజు విడుదలైంది. ఈ పాట లిరిక్స్, ఎంఎం కీరవాణి కంపోజింగ్ కు పర్ఫెక్ట్ సింక్ అయ్యింది. పాటలో పవన్ కళ్యాణ్ యొక్క పవర్‌ఫుల్ ప్రెజెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు అభిమానులను ఫిదా చేశాయి. 'అసుర హననం' పాట లిరిక్స్ గోసాల రాంబాబు అందించారు. అలాగే కాలభైరవ, సాయి, చరణ్ భాస్కరుని, లోకేశ్వర్, హైమత్ కలిసి ఆలపించారు. హరిహర వీరమల్లు సినిమా యొక్క కాన్సెప్ట్, స్టోరీ డీటైల్స్ అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమా వీరమల్లు అనే వారియర్ యొక్క జీవిత కథను చూపిస్తుంది. ఈ సినిమా లోపల ధర్మ యుద్ధం కోసం పోరాడుతూ, ఒక లెగసీని సృష్టిస్తూ వీరమల్లు యొక్క ప్రయాణాన్ని చూపిస్తుంది. 16వ శతాబ్దంలోని మొఘల్ సామ్రాజ్యాన్ని కూడా సినిమాలో బ్యాక్ డ్రాప్ స్టోరీగా ప్రెజెంట్ చేయనున్నారు. మొదట క్రిష్ దర్శకత్వంలో మొదలైన ఈ సినిమా, చివరికి జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ఫినిష్ అయ్యింది. ఈ మార్పు సినిమాకు ఎంతవరకు హెల్ప్ అవుతుందో చూడాలి ఇక ఈ సినిమా రెండు భాగాలుగా




రూపొందుతున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్‌లోనే హై వోల్టేజ్ సన్నివేశాలు సెకండ్ పార్ట్‌పై అంచనాలు పెంచేలా ఉంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఇక కీరవాణి సంగీతం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిల్వనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మూడు సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక మరో సాంగ్ ని కూడా త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనున్నట్లు చెబుతున్నారు. ఏదేమైనా హరిహర వీరమల్లు రిలీజ్ సమయానికి మంచి హైప్ క్రియేట్ చేసుకునేలా వెళుతోంది.

## 'వార్ 2' - బిజినెస్ సీన్ మారిపోయిందా?



తారక్ పుట్టినరోజు సందర్భంగా నిన్న 'వార్ 2' సినిమా ఫస్ట్ టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లో యాక్షన్ డోస్ గట్టిగానే ఉన్నట్లు అర్థమవుతుంది. హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ ప్రెజెన్స్, కియరా యొక్క గ్లామరస్ లుక్ హైలెట్ అయ్యాయి. అయితే, రెగ్యులర్ ఫార్మాట్ లోనే సినిమా ఉండబోతోందనే కామెంట్స్ కూడా వస్తున్నాయి. సౌత్ సైడ్ మాత్రం ఎన్టీఆర్ బాలీవుడ్ సినిమా అనే ఆసక్తి తప్ప కంటెంట్ పరంగా పెద్దగా పాజిటివ్ హైప్ రాలేదని తెలుస్తోంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాకు ఎంతో కొంత ఆసక్తి చూపుతున్నప్పటికీ, కంటెంట్ పరంగా దాని ప్రభావం ఎంత వరకు ఉంటుందో అనే డౌట్ వ్యక్తమవుతోంది.

ఈ కామెంట్స్ సినిమాకు మరింత సవాల్‌గా మారుతున్నాయి. సినిమాకు సంబంధించిన పోస్టర్ కూడా విడుదలవ్వక ముందు ఎంతో కొంత అంచనాలు కనిపించాయి. దీంతో సౌత్ లో సినిమాకు డిమాండ్ పెరిగేలా కనిపించింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు భారీ బజ్ నెలకొంది. రైట్స్ పరంగా రూ. 100 కోట్ల వరకు కోట్ చేయబడ్డాయి, అలాగే రూ. 80 కోట్ల నుంచి 90 కోట్ల వరకు నెగోషియేట్ చేయబడ్డాయి. ఈ డిమాండ్ సినిమాకు మరింత హైప్‌ను రగిలించింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఉన్నట్లు అనిపించింది. నిర్మాతలు 75 కోట్ల ఆఫర్స్ ను కూడా ఇదివరకు రిజెక్ట్ చేశారు. అయితే టీజర్ రిలీజ్ అయ్యాక సీన్ మారింది. ఇండస్ట్రీ ఇన్‌సైడర్స్ వెల్లడించిన ప్రకారం, ఒక టాప్ డిస్ట్రిబ్యూటర్ ఈ రేస్ నుంచి వెనక్కి తగ్గాడని తెలుస్తోంది. దీంతో నిర్మాతలు టెన్షన్ లో పడ్డారు. బాలీవుడ్‌లో ఈ సినిమా బాగా పెర్ఫార్మ్ చేయాలని భావిస్తున్నప్పటికీ, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో చాలా మంది ఈ సినిమాకు తెలుగు మార్కెట్‌లో విజయం కోసం అవసరమైన రీజియనల్ అప్పీల్ లేదని భావిస్తున్నారు. ఈ విధమైన నిరాశ భావన పెరుగుతున్న కారణంగా, సాధ్యమైన కొనుగోలుదారులు జాగ్రత్తగా వెనక్కి తగ్గుతున్నారు. ఈ మార్పు సినిమాకు మరింత సవాల్‌గా మారుతోంది. మొత్తంగా, 'వార్ 2' టీజర్ రిలీజ్ తర్వాత తెలుగు రైట్స్ విషయంలో టెన్షన్ నెలకొంది. ఈ సినిమా బాలీవుడ్‌లో టాక్ బాగుంటే భారీ విజయాన్ని సాధించే అవకాశం ఉంది, కానీ తెలుగు మార్కెట్‌లో దాని ప్రభావం ఎంత వరకు ఉంటుందో చూడాలి.

## కేన్స్ 2025: 'ముత్యమల్లే' మెరిసిన జాన్వీ



వేకువ ఝాము మంచు పూలు మిలమిల మెరిసాయి. కానీ ఈ దృశ్యంలో జాన్వీ కపూర్ మంచి ముత్యమల్లే మెరుస్తోంది. మెరుపు లాంటి జాన్వీ కుర్రకారు గుండెల్లో భడభాగ్నిని రాజేస్తోంది. ఈ సుందరమైన దృశ్యం కేన్స్ 2025 ఉత్సవాల్లో కనిపించింది. మొట్టమొదటి సారి జాన్వీ కపూర్ కేన్స్ లో ఆరంగేట్రం చేసింది. కేన్స్ లో తాను నటించిన 'హోమ్ బౌండ్' స్క్రీనింగ్ లో ఈ అద్భుతమైన లుక్ తో కనిపించింది. జాన్వీ ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని దీనిని డిజైన్ చేసారు. ఈ లుక్ లో గ్రేస్ ఉంది. గ్లామర్ ని సాంప్రదాయ బద్ధంగా ఎలివేట్ చేసే నైపుణ్యం కనిపించింది. ధడక్ తో ఆరంగేట్రం చేసిన జాన్వీ సహనటుడు ఇషాన్ ఖట్టర్ కూడా కేన్స్ 2025లో సందడి చేస్తుండడం విశేషం. అతడు విశాల్ జెత్వా కూడా జాన్వీతో పాటు కేన్స్ లో సందడి చేస్తూ కనిపించారు. ఈ ముగ్గురూ కేన్స్ 2025 లో 'హోమ్ బౌండ్' ప్రపంచ ప్రీమియర్ కోసం ఆత్రుతగా కనిపించారు. ఈ ఉత్సవాల్లో జాన్వీ కపూర్ గురూజీ, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ కూడా ఉన్నారు. కరణ్ ధర్మ ప్రొడక్షన్స్ భాగస్వామి అయిన బిలియనీర్ అదర్ పూనవాలా భార్య నటాషా కూడా ఈ ఉత్సవాలలో సందడి చేసారు. జాన్వీతో సోదరి ఖుషీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియా కూడా బృందంలో చేరారు. వారి స్నేహితుడు ఓర్హాన్ అవత్రమణి అలియాస్ ఓర్రీ కూడా సందడి చేయడం హాట్ టాపిగ్గా మారింది.

నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హోమ్ బౌండ్ ప్రచారానికి మిత్రలు అంతా ఏకమ వ్వడం విశేషం.



## కన్నప్ప గ్లింప్స్.. మరో పవర్ఫుల్ క్యారెక్టర్ వచ్చేసింది

పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా సాలీడ్ స్టార్ క్యాస్ట్ తో రూపొందుతున్న సినిమా కన్నప్ప. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ పాజిటివ్ వైబ్ క్రియేట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇక లేటెస్ట్ గా మరో ప్రముఖ నటుడికి సంబంధించిన స్పెషల్ సర్ ప్రైజ్ ఇచ్చేశారు. మలయాళ మెగాస్టార్ మోహన్‌లాల్ పుట్టినరోజును పురస్కరించుకుని, విష్ణు మంచు అంబిషస్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ఆయన పాత్రకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. జూన్ 27న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ పాన్ ఇండియా సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ స్పెషల్ గ్లింప్స్ వాటిని మరింత పెంచేలా చేశాయి. గ్లింప్స్ చూస్తేనే సినిమా స్థాయికి అర్థమవుతుంది. మోహన్‌లాల్ ఈ చిత్రంలో కిరాత అనే శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. గడ్డంతో కూడిన వయస్సు మించిన యోధుడిగా కనిపించిన ఆయనకు వేషధారణలోనూ, మేకోవర్‌లోనూ భారీ మార్పు కనిపించింది. కేవలం 30 సెకన్లలోని ఈ వీడియోలో ఆయన కళ్ల అభినయంతో, స్క్రీన్ ఫుల్‌గా నిండిపోయింది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఈ విజువల్‌ను మరింత పవర్ఫుల్ గా హైలెట్ అయ్యింది. అలాగే టీజర్ లో విష్ణు క్యారెక్టర్ కు సంబంధించిన షాట్స్ కూడా హైలెట్ అయ్యాయి. విష్ణు మంచు ఈ సినిమాపై భారీ స్థాయిలో అంచనాలు పెట్టుకున్నట్లు అర్థమవుతుంది. మోహన్‌లాల్ వంటి లెజెండరీ యాక్టర్‌ను యథాతథంగా చూపించటమేకాకుండా, ఆయన కెరీర్‌లో మరో పవర్‌ఫుల్ రోల్‌గా నిలిచేలా ప్రెజెంట్ చేయడంలో టీం విజయం సాధించింది. గ్లింప్స్ చివర్లో వచ్చే సీన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వీడియో విడుదలైన తరువాతే అభిమానుల నుంచి స్ట్రాంగ్ రియాక్షన్ సోషల్ మీడియాలో కనిపిస్తోంది. యూట్యూబ్‌లో కేవలం కొన్ని గంటల్లోనే అద్భుతమైన రెస్పాన్స్ తో, ఈ వీడియో విపరీతమైన పాపులారిటీ సాధించింది. ఇతర పాత్రలకు సంబంధించి ఇప్పటికే ఆసక్తికర స్పందన లభించింది. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ వంటి తారాగణం ఉండటంతో, ఈ సినిమా మరో హై లెవెల్ ఫిల్మ్ అవుతుందనే బజ్ మొదలైంది. మ్యూజిక్, విజువల్స్, యాక్షన్ సన్నివేశాల గురించి టీం వేరే లెవెల్ ఫీల్ ఇచ్చేలా ప్లాన్ చేసింది. ఇదంతా చూస్తుంటే జూన్ 27న తెలుగు తెరపై ఒక బిగ్ బాక్సాఫీస్ తరహా విజయం నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ గ్లింప్స్‌తో 'కన్నప్ప' ప్రమోషన్ మరో మెట్టు ఎక్కింది.

మోహన్‌లాల్ పాత్ర కిరాతగా ముద్ర వేసింది. మరి ఈ వారియర్ పాత్ర సినిమాకు ఎంత పవర్ జోడిస్తుందో రిలీజ్ అనంతరం తేలనుంది. ది. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ వంటి తారాగణం ఉండటంతో, ఈ సినిమా మరో హై లెవెల్ ఫిల్మ్ అవుతుందనే బజ్ మొదలైంది. మ్యూజిక్, విజువల్స్, యాక్షన్ సన్నివేశాల గురించి టీం వేరే లెవెల్ ఫీల్ ఇచ్చేలా ప్లాన్ చేసింది. ఇదంతా చూస్తుంటే జూన్ 27న తెలుగు తెరపై ఒక బిగ్ బాక్సాఫీస్ తరహా విజయం నమోదయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ గ్లింప్స్‌తో 'కన్నప్ప' ప్రమోషన్ మరో మెట్టు ఎక్కింది. మోహన్‌లాల్ పాత్ర కిరాతగా ముద్ర వేసింది. మరి ఈ వారియర్ పాత్ర సినిమాకు ఎంత పవర్ జోడిస్తుందో రిలీజ్ అనంతరం తేలనుంది.




## తన పోస్టుతో అందరినీ ఆకర్షించిన నాని

రీసెంట్ గా హిట్3తో రూ.100 కోట్ల మార్కు ను అందుకున్న నేచురల్ స్టార్ నాని ఇప్పుడు మరోసారి అందరి దృష్టిని తనవైపు మరల్చుకున్నాడు. అయితే ఈసారి నాని అందరినీ ఆకర్షించింది తన నటనతోనో, సినిమాతోనో కాదు. తాను సోషల్ మీడియాలో చేసిన పోస్టుతో. గతాన్ని గుర్తు చేసుకుంటూ నాని ఓ స్వీట్ ఫోటోను ఇప్పుడు తన ఇన్‌స్టాలో షేర్ చేసుకున్నాడు. తన అక్క గంటా దీప్తి బర్త్ డే సందర్భంగా నాని తమ చిన్ననాటి ఫోటోను షేర్ చేయగా, ఆ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. దీప్తి కేవలం నానికి అక్కగా మాత్రమే కాకుండా తన సక్సెస్ లో కూడా ఎంతో కీలక పాత్ర పోషించింది. నిర్మాతగా నాని ఎన్నో ప్రశంసలు పొందిన కోర్టు సినిమాకు దీప్తి సహ నిర్మాతగా వ్యవహరించడంతో పాటూ ఆ సినిమాకు దీప్తి ఎంతగానో కష్టపడిందని నానినే వెల్లడించిన విషయం తెలిసిందే. హిట్ ఫ్రాంచైజ్ సక్సెస్ అవడంలో కూడా దీప్తి పాత్ర చాలానే ఉందని నాని చెప్పాడు. నాని సోదరి దీప్తి కో ప్రొడ్యూసర్ గానే కాకుండా గతంలో మీట్ క్యూట్, అనగనగా ఒక నాన్న అనే షార్ట్ ఫిల్మ్ కు దర్శకత్వం కూడా వహించి తన టాలెంట్ ను బయటపెట్టింది. దీప్తి బర్త్ డే సందర్భంగా నాని అక్కీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ సెలబ్రేషన్స్ ను నీతో కలిసి చేసుకోవడానికి వెయిట్ చేయలేకపోతున్నా అని దీప్తితో కలిసి ఉన్న చిన్ననాటి ఫోటోను షేర్ చేశాడు. తన సొంత బ్యానర్ ద్వారా కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ ఎంతో పేరు తెచ్చుకున్న నాని ఆ బ్యానర్ లో తన అక్క దీప్తి ను కూడా భాగం చేసి తన సక్సెస్ లో కీలకంగా మార్చుకున్నాడు. తన కెరీర్ లోని మెయిన్ పిల్లర్స్ లో తన అక్క దీప్తి కూడా ఒకరని నాని ఎప్పుడూ చెప్తూ ఉంటాడు. ఈ పోస్ట్ కు నాని ఫ్యాన్స్ దీప్తికి విషెస్ తెలుపుతూ, నాని హీరోగా, నిర్మాతగానే కాదు, ఫ్యామిలీ మెంబర్ గా కూడా మంచి విలువలు పాటిస్తున్నాడని కామెంట్ చేస్తున్నారు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499